


https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 150 | కర్నూలు | ఆదివారం, 15 అక్టోబర్ 2023

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 08 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari

## పార్వతీ కుండ్, జగేశ్వర్ ఆలయాలను ప్రతి ఒక్కరూ సందర్శించాలి





- సోషల్ మీడియాలో ఫొటోలు షేర్‌చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, శ్రీచక్ర :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల క్రితం ఉత్తరాఖండ్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. అక్కడి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన పితోర్‌గఢ్‌లోని పవిత్ర పార్వతీ కుండ్‌లో ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ సంప్రదాయ దుస్తుల్లో కనిపించారు. తలపాగాతో పాటు స్థానిక సంప్రదాయ దుస్తులు ధరించి మోడీ ఈ పూజల్లో పాల్గొన్నారు. అలాగే ఢమరుకం, శంఖానాదాలతో శివుడిని ప్రార్థించారు. అనంతరం జోలింగ్‌కాంగ్‌లోని పార్వతి కుండ్ ఒడ్డున ఉన్న శివ–పార్వతీ ఆలయంలో కూడా ప్రధాని మోడీ పూజలు నిర్వహించారు. ఆ తర్వాత కైలాస శిఖరం ముందు కాసేపు కూర్చుని ధ్యానం చేశారు. ఆపై అక్కడి జగదేశ్వర్ ధామ్, సరిహద్దున ఉన్న గుంజీ గ్రామాన్ని కూడా సందర్శించారు. భారత్–చైనా సరిహద్దులోని పితోర్‌గఢ్‌కు వచ్చిన తొలి ప్రధాని నరేంద్ర మోడీయే కావడం విశేషం. ఈ సందర్భంగా గుంజీ గ్రామస్తులతోనూ సమావేశమయ్యారు ప్రధాని. అక్కడి గ్రామస్తులు తయారు చేస్తున్న స్థానిక ఉత్పత్తులను పరిశీలించి ప్రశంసలు కురిపించారు. అనంతరం తన పర్యటన వివరాలను ట్విట్టర్ వేదికగా అందరితో పంచుకున్నారు. 'ఉత్తరాఖండ్‌లోని పితోర్‌ఘర్‌లోని పవిత్ర పార్వతి కుండ్‌లో దర్శనంతో నేనెంతో సంతోషించాడు. ఇక్కడ పూజలు నిర్వహించి నేనెంతో పొంగిపోయాను. ఇక్కడ జరిగిన ఆది కైలాస దర్శనంతో నా మనసు కూడా ఎంతో సంతోషించింది. ప్రకృతి ఒడిలో నెలకొని ఉన్న ఆధ్యాత్మికత, సంస్కృతికి సంబంధించిన ఈ ప్రదేశం నుంచి మన దేశంలోని కుటుంబ సభ్యులందరూ సంతోషకరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నాను' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. తాజాగా ఉత్తరాఖండ్ పర్యటనకు సంబంధించిన ఫొటోలను ట్విట్టర్‌లో షేర్ చేశాడు ప్రధాని మోడీ. 'ఉత్తరాఖండ్‌లో మీరు తప్పక సందర్శించాల్సిన ప్రదేశం ఏమిటని ఎవరైనా అడిగితే.. కుమావోన్ ప్రాంతంలోని పార్వతి కుండ్, జగేశ్వర్ ఆలయాల పేర్లను చెబుతాను. వీటిని ప్రతి ఒక్కరూ దర్శించుకోవాలి. ఇక్కడి ప్రకృతి సౌందర్యం, దైవత్వం మిమ్మల్ని మంత్రముగ్ధులను చేస్తాయి. నిజం చెప్పాలంటే.. ఉత్తరాఖండ్‌లో సందర్శించదగిన ప్రదేశాలు చాలు ఉన్నాయి. పర్యాటకులు కూడా అధికంగా ఇక్కడికి వస్తుంటారు. నేను కూడా చాలా సార్లు ఈ రాష్ట్రాన్ని సందర్శించాను. కేదార్‌నాథ్, బద్రీనాథ్ వంటి పవిత్ర స్థలాలకు వెళ్లాను. ఈ ప్రదేశాలు నాకెంతో మధురానుభూతిని మిగిల్చాయి. అయితే పార్వతి కుండ్, జగేశ్వర్ ఆలయాలకు సందర్శించుకోవడం మాత్రం నా జీవితంలో మర్చిపోలేను' అని రాసుకొచ్చారు మోడీ.

# స్కిన్ అలెర్జీలతో బాధపడుతున్న బాబు

- చల్లని వాతావరణంలో ఉండేలా చర్యలు
- చంద్రబాబు ఆరోగ్యంపై ప్రభుత్వ వైద్యుల కీలక నివేదిక

**రాజమండ్రి, శ్రీచక్ర:**

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆరోగ్యానికి సంబంధించి.. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు శనివారం కీలక నివేదికను విడుదల చేశారు. ఆ నివేదికలో చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై జైలు, ప్రభుత్వ అధికారులు చెబుతున్న దానికి భిన్నంగా వైద్యుల నివేదిక ఉండటం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై హైడ్రామా కొనసాగుతోంది. ఇవాళ ఉదయం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు వెల్లడించిన నివేదికలో.. చంద్రబాబు ఛాతీ, చేతులు, మెడ, గడ్డం, వీపుపై దద్దుర్లు, స్కిన్ అలెర్జీలతో బాధపడుతున్నట్లు వెల్లడైంది.

2



## బాబు ఆరోగ్యంపై ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- బాబు తనకు తెలిసిన టక్కుటమారా విద్యలతో ఇంతవరకు తప్పించుకున్నాడు
- చివరికి తనకు ఫోన్ చేసి జిమ్మిక్కులు చెయ్యాలని చూస్తున్నారు
- మంత్రి బొత్స సత్యనారాయణ మండిపాటు

**విజయవాడ, శ్రీచక్ర:**

చంద్రబాబు ఆరోగ్యంపై టీడీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. చంద్రబాబు ఆరోగ్యంపై ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఎవ్వరుబడితే వారే మాట్లడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు తనకు తెలిసిన టక్కుటమారా విద్యలతో అన్నింటినీ ఇంతవరకు తప్పించుకున్నాడు.. చివరికి తనకు ఫోన్ చేసి జిమ్మిక్కులు చెయ్యాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. రాత్రి ఓ వ్యక్తి ఫోన్ చేశారని.. ఏడుస్తూ చంద్రబాబు పెద్దాయన.. తప్పుకదా అని అడిగారని మంత్రి చెప్పారు. ఆరోగ్యం బాగోలేదు అని న్యూస్‌లో చూశానని చెప్పాడని వెల్లడించిన మంత్రి.. ఏదైనా కోర్టులో చూసుకోవాలని చెప్పానని పేర్కొన్నారు. దీని ద్వారా టీడీపీ నాయకులు లబ్ధిపొందాలని చూస్తున్నారని మంత్రి విమర్శించారు. అశోక్ గజపతి రాజు వెళ్లి పరామర్శించారని.. వారు ఎంత హాయిగా నవ్వుకుంటున్నారో ఫొటోలు చూడాలన్నారు. ఎందుకు ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఆరోగ్య బాగోకపోతే కోర్టులో పిటీషన్ వెయ్యాలన్నారు. రాత్రి జరిగితే ఉదయాన్నే మీడియాకి రావడమేంటని ఆయన ప్రశ్నించారు. ఇది వారి కుటుంబం సభ్యులు, నాయకులు ఆడుతున్న డ్రామా అని ఆయన ఆరోపించారు. కోర్టు అనుమతి లేకుండా జైలుకు వైద్యులు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. ఇది చట్టపరంగా ఫిర్యాదు చెయ్యాలా వద్దా అంటూ మంత్రి ప్రశ్నలు గుప్పించారు. వారు చేస్తున్న పనికి వేరొకరు బలికాకూడదానే విడిచిపెట్టామన్నారు.బొత్స మాట్లాడుతూ.. " ఈ స్కామ్ లో చంద్రబాబు తప్పు చేసారు. దీనిని మరింత రాద్దాంతం చేస్తే నష్టపోయేది టీడీపీనే. చంద్రబాబుకు ఒళ్లంతా మచ్చలే%ికా% మచ్చలేదంటారేంటి. అశోక్ గజపతి రాజు తన మచ్చని చూసుకోకుండా మామీద విమర్శిస్తున్నారు. ఇలాంటి మాటలు మాటలాడకండి.. మేము వ్యంగ్యంగా మాట్లాడుతున్నమనడం తప్పు%ికా% ఇలా ఫోన్ చేసి మాట్లాడడం వ్యంగ్యం అనాలి. వ్యవస్థలను మేనేజ్ చేసేది చంద్రబాబు%ికా% మేము కాదు. ఢిల్లీ నుంచి పెద్దపెద్ద లాయర్లను తీసుకొచ్చి వాదిస్తున్నారు కదా. ఎంతో మంది నాయకులు తప్పు చేసి జైలుకు వెళ్లిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి..రాజధాని తరలింపుపై ఓ కమిటీ వేశారు. ఎంత త్వరగా విశాఖకు వస్తే అంత మంచిది." అని పేర్కొన్నారు.



## చంద్రబాబుకు జైల్లో ఆరోగ్య సమస్యలు

- ఆరోగ్యంపై కుటుంబ సభ్యుల ఆందోళన
- జైళ్లశాఖ డీఐజీ రవి కిరణ్ తీరుపై లోకేశ్ ఆగ్రహం
- ములాఖత్‌లో భేటీ అయిన లోకేశ్,భువనేశ్వరి, బ్రాహ్మణి

**రాజమండ్రి, శ్రీచక్ర:**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని జైళ్లశాఖ డీఐజీ రవి కిరణ్‌ను టీడీపీ నారా లోకేష్ ప్రశ్నించారు. శనివారం నాడు చంద్రబాబుతో నారా లోకేష్, భువనమ్మ ములాఖత్ అయ్యారు. ములాఖత్ అనంతరం ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన నివేదికను చూపించి చంద్రబాబు అనారోగ్యంపై డీఐజీ రవి కిరణ్‌ని నిలదీశారు. చంద్రబాబుకు ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు ఓ పక్క స్పష్టంగా నివేదిక ఉన్నప్పటికీ....ప్రజలను తప్పుదోవ పట్టించేలా డీఐజీ ప్రకటనలు ఇవ్వడాన్ని లోకేష్ నిలదీశారు. చంద్రబాబుకు సౌకర్యాలపై అధికారులకు వైద్యులు సూచన చేసి 48 గంటలు దాటినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఒక మాజీ ముఖ్యమంత్రి విషయంలో ఇంత దారుణంగా వ్యవహరిస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డీ హైడ్రేషన్ బారిన పడిన చంద్రబాబును చల్లని వాతావరణంలో పెట్టాలని వైద్యుల సూచిస్తే.. ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. వైద్యుల సూచనలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందా లేదా చెప్పాలని నిలదీశారు. చంద్రబాబు అనారోగ్యంపైనా దాచిపెట్టడం, డాక్టర్ నివేదికలు తొక్కి పట్టడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తి చేశారు. లోకేష్ ప్రశ్నలకు ఎలాంటి సమాధానం చెప్పకుండా ములాఖాత్ సమయం అయిపోయింది వెంటనే వెళ్లాలని ఆఎఉ రవి కిరణ్ దురుసుగా వ్యవహరించారని నారా లోకేష్ ఆయన తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరోవైపు చంద్రబాబునాయుడు ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. శనివారం చంద్రబాబుతో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నారా భువనేశ్వరి, తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంలో చంద్రబాబును చూసి నారా భువనేశ్వరి, లోకేష్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ములాఖత్ అనంతరం మీడియాతో మాట్లాడకుండానే నారా లోకేష్, భువనేశ్వరి అక్కడి నుంచి వెళ్లిపోయారు. మానసికంగా చంద్రబాబు స్ట్రాంగ్‌గా ఉన్నా....ఆరోగ్య సమస్యలపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. అక్టోబర్ 6 తేదీ నుంచి ములాఖత్‌లో ఆరోగ్యంగా కనిపించిన చంద్రబాబు.. నేడు వీక్‌గా కనిపించడంపై కుటుంబ సభ్యులు బాధ పడుతున్నారు. గత ములాఖత్ నాటికి, నేటికి చంద్రబాబు లో చాలా మార్పు వచ్చినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై మాజీ మంత్రులు జవహర్, పీతల సుజాత మీడియాతో మాట్లాడారు. జైలులో ఉన్న చంద్రబాబు ఆరోగ్యం క్షీణించందన్న ఆవేదనతోనే లోకేష్, భువనేశ్వరిలు మీడియాతో మాట్లాడలేదు. చంద్రబాబుకు ఏదైనా హాని జరిగితే జగన్ ప్రభుత్వం బాధ్యత వహించాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. చంద్రబాబుకు వైద్య పరీక్షల కోసం రాజమండ్రి సెంట్రల్ జైలుకి ప్రభుత్వ ఆస్పత్రి చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్లు సూర్యనారాయణ, సునీతాదేవి చేరుకున్నారు. చంద్రబాబుకు జైలులో వైద్య పరీక్షలు నిర్వహిస్తు న్నారు.

## ప్రమాదంలో చంద్రబాబు జీవితం..

- అంతమొందించే కుట్ర జరుగుతోంది!
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**విజయవాడ, శ్రీచక్ర:**

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు.. గత నెల 9వ తేదీన చంద్రబాబును సీఐడీ అరెస్ట్ చేసింది.. చంద్రబాబు రిమాండ్ 36వ రోజుకు చేరింది.. అయితే, ఆయన ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులు, టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.. చంద్రబాబును డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని.. చంద్రబాబు భద్రత, ఆరోగ్య విషయంలో నిబంధనల మేరకే వ్యవహరిస్తున్నామని జైలు అధికారులు స్పష్టం చేస్తున్నారు.. అయితే, జైలు అధికారులపై సంచలన ఆరోపణలు చేశారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.. వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ, జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంచుతూనే 73 ఏళ్ల చంద్రబాబుని అనారోగ్య కారణాలతో అంతమొందించే కుట్ర జరుగుతోందన్నారు. భద్రతలేని జైలులో చంద్రబాబు ఆరోగ్యం క్షీణించేలా చేసి ఆయనకి ప్రాణహాని తలపెడుతున్నారంటూ ఆరోపించారు నారా లోకేష్.. ఎన్నడూ ఏ తప్పూ చేయని 73 ఏళ్ల చంద్రబాబు పట్ల రాక్షసంగా వ్యవహరిస్తోంది ఈ ప్రభుత్వం అని మండిపడ్డారు. చంద్రబాబు ఆరోగ్యంపై జైలు అధికారుల తీరు సందేహాస్పదంగా ఉందన్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న చంద్రబాబుని ముద్దాయి అని హెల్త్ బులెటిన్‌లో పదే పదే పేర్కొన్నారు.. ముద్దాయి అనేందుకు పెట్టిన శ్రద్ధ చంద్రబాబు ఆరోగ్యం, భద్రతపై పెట్టడంలేదన్నారు. చంద్రబాబుకి ఏ హాని జరిగినా, సైకో జగన్ సర్కార్, జైలు అధికారులదే బాధ్యత అన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై ఎందుకీ కక్ష? చంద్రబాబు జీవితం ప్రమాదంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.

## రాష్ట్ర ప్రభుత్వం పోర్టుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..!

- పాడి పరిశ్రమ శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు

**విజయవాడ, శ్రీచక్ర:**



కేంద్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాకో హార్బర్ ను సీఎం వైఎస్ జగన్ నిర్మిస్తున్నారు.. రాష్ట్ర ప్రభుత్వం పోర్టుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిందన్నారు పాడి పరిశ్రమ శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు.. నెల్లూరు నగరంలోని వీఆర్ కళాశాల మైదానంలో జరుగుతున్న సింహపురి సేంద్రియ మేళాను కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా.. ఎంపీలు బీద మస్తాన్ రావు, జీవీఎల్ నరసింహారావు, మత్స్య శాఖ కమిషనర్ కన్నబాబుతో కలిసి పరిశీలించిన మంత్రి అప్పలరాజు.. సేంద్రియ, మత్స్య ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, చిరుధాన్యాల స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోర్టుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు వెల్లడించారు.. వేట నిషేధిత సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందన్నారు. నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తవుతున్నాయి.. ఫిష్ ఆంధ్ర కార్యక్రమం ద్వారా సముద్ర ఆహార ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేస్తున్నామని పేర్కొన్నారు మంత్రి సీదిరి అప్పలరాజు.

## సంపాదకీయం

# ఆర్థిక ప్రగతికి అడ్డంకి ప్రపంచ తాజా పరిణామాలు



కరోనా ప్రభావం నుంచి కోలుకునే సమయంలో చోటు చేసుకున్న పరిణామాలు ప్రపంచ ఆర్థిక వృద్ధికి గుదిబండలుగా మారాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) వెల్లడించిన ప్రపంచ ఆర్థిక వృద్ధి సూచన ఈ విషయమే స్పష్టం చేసింది. ముందు ముందు ప్రపంచ ప్రగతి మరింత దిగజారనుందని ఆ సంస్థ అంచనా వేసింది. అది మాత్రమే కాదు, ఆర్థికవేత్తల విశ్లేషణలు, దేశాలు, ప్రాంతాల పని తీరు కూడా ఈ విషయాన్నే తెలియజేస్తున్నాయి. ఎలా చూసినా ఆర్థిక తిరగోమనమే కానీ పురోగతి కనిపించటం లేదు. గత ఏడాది ప్రపంచ వృద్ధి రేటు 3.5 శాతం ఉండగా ఇప్పుడు మూడు, వచ్చే ఏడాది 2.9 శాతానికి తగ్గుతుందని ఐఎంఎఫ్ తాజాగా చెప్పింది. రెండు వేల నుంచి 2019 వరకు సగటు వృద్ధి రేటు 3.8 శాతం ఉంది. అభివృద్ధి చెందిన దేశాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ఐరోపాలో పెద్ద దేశమైన జర్మనీ పురోగమనం సంగతి అటుంచితే.. తిరోగమనం లోకి దిగజారుతుందనే భయాలు నెలకొన్నాయి. ధనిక దేశాల వృద్ధి రేటు గతేడాది 2.6 శాతం ఉండగా ప్రస్తుత సంవత్సరంలో 1.5, వచ్చే ఏడాది 1.4 శాతానికి దిగజారుతుందని, అభివృద్ధి చెందుతున్న దేశాల వృద్ధి రేటు 4.1 నుంచి నాలుగు శాతానికి తగ్గుతుందని అంచనా. ఇవన్నీ కూడా ఇప్పుడున్న పరిస్థితి ఇలాగే ఉంటే అన్న ప్రాతిపదిక మీద చెప్పిన మాటలు. ఉక్రెయిన్ సంక్షోభం కొత్త సమస్యలను తెచ్చిపెట్టింది. ఐఎంఎఫ్ తాజా అంచనాలను రూపొందించే సమయానికి ఇజ్రాయిల్–పాలస్తీనా సంక్షోభం ఊహలో కూడా లేదు. అమెరికా తన ఆయుధ పరిశ్రమలకు లాభాలను సమకూర్చేందుకు ప్రపంచంలో ఎప్పుడు ఏ మూలన చిచ్చు పెడుతుందో, అది అసలే అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలను ఎలా ప్రభావితం చేస్తుందో చెప్పలేము. ఇటువంటి స్థితిలో ఎగుమతుల మీద ఆశలు పెట్టుకున్న మనవంటి దేశాల పరిస్థితి అగమ్యగోచరం, దిగుమతులతో వాణిజ్య లోటు పెరుగుంది అన్నది వేరే చెప్పనవసరం లేదు. ఎగుమతుల్లో మిగులు ఉన్న చైనాకు వాణిజ్య మిగులు తగ్గవచ్చు తప్ప ఇప్పటికిప్పుడు లోటులో పడే అవకాశం లేదు. ఇక అమెరికా తన ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేందుకు తీసుకుంటున్న చర్యలు యావత్ ప్రపంచాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. వడ్డీ రేటును పెంచటంతో ప్రపంచంలోని డాలర్లన్నీ అమెరికాకు వెళ్లిపోతున్నాయి. డాలర్ విలువ పెరగటంతో అనేక దేశాల కరెన్సీలు తమ విలువను కోల్పోతున్నాయి. ఫలితంగా సగటు మనిషిపై పెద్ద భారాన్ని మోపుతోంది. 2022లో 8.7 శాతంగా ఉన్న ప్రపంచ ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతూ 2024లో 5.8 ఉంటుందని అంచనా. ఇది కూడా తక్కువేమీ కాదు. ఈ లెక్కన, ప్రపంచ ద్రవ్యోల్బణాన్ని రెండు శాతానికి పరిమితం చేయాలన్న లక్ష్యం అసలు ఎప్పటికైనా నెరవేరుతుందా? మన దేశంతో సహా అనేక దేశాలు తీవ్రమైన ఆర్థిక లోటు ఎదుర్కొంటున్నాయి. అమెరికాలో ఇది 8 నుంచి వచ్చే ఏడాదికి 7.4 శాతానికి, యూరప్‌లో అయితే 3.4 నుంచి 2.7 శాతానికి తగ్గుతుందని చెబుతున్నారు. మరోసారి ప్రపంచ మార్కెట్లో ఇంధన ధరల పెరుగుదల సూచనలు కనిపిస్తున్నాయి. ఎగుమతి దేశాలు తమను తాము కాపాడుకొనేందుకు ఉత్పత్తి, సరఫరాను తగ్గించాలన్న నిర్ణయం దిగుమతి దేశాలకు పెద్ద దెబ్బ. ఒకవైపు రష్యా ఇంధన ఎగుమతులపై అమెరికా, యూరప్ దేశాలు ఆంక్షలు విధించి దాన్ని దెబ్బ తీయాలని చూస్తున్నాయి. రష్యా నుంచి యూరప్‌కు ఇంధన సరఫరా చేసే పైప్‌లైన్లను ధ్వంసం చేయించింది అమెరికాయే అనేది బహిరంగ రహస్యమే. ఉక్రెయిన్ సంక్షోభాన్ని అవకాశంగా తీసుకొని తన ఇంధనాన్ని ఎక్కువ ధరలకు యూరప్‌కు అంటగట్టే కుట్ర దీని వెనక ఉందని అంతర్జీతీయ పరిశీలకు అనుమానిస్తున్నారు. తన స్వార్థమే తప్ప..తనను నమ్మిన దేశాలను నట్టేట ముంచటం అమెరికాకు ఆలవాటే. ఇప్పటికే యూరప్‌లోని ధనిక దేశాలు ఇంధన ధరల పెరుగుదలతో సతమతమవుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎంత మేరకు తట్టుకోగలవు అన్నది ప్రశ్న. చివరకు సామాన్య ప్రజానీకం మీదే ఆ భారాలు మోపుతారన్నది వేరే చెప్పనవసరం లేదు. ఇప్పటికే ద్రవ్యోల్బణం పెరగటంతో వారు పొదుపు చేసుకున్న మొత్తాలు కరిగిపోయాయి. ప్రపంచమంతటా వాణిజ్యం నేల చూపులు చూస్తోంది. తగ్గుతున్న డిమాండ్‌కు తగ్గట్లు ఉత్పత్తిని తగ్గిస్తే నిరుద్యోగం మరింత ప్రబలుతుంది. ఫలితంగా గిరాకీ మరింత తగ్గి పరిస్థితి మరింతగా దిగజారుస్తుంది. ఇది ఆందోళన కలిగించే అంశం.

# రైలు డ్రైవర్ల గరిష్ట పనిగంటలు 12 గంటలకు మించరాదు

- రైల్వే బోర్డు అన్నిరంగాలకు మార్గదర్శకాలు జారీ

**న్యూఢిల్లీ,శ్రీచక్ర** : ఒడిశా రైలు ప్రమాదం గుర్తుకు వస్తే ఇప్పటికీ హృదయాలు కదిలిపోతాయి..యావత్ దేశాన్ని కుదిపేసిన ఒడిశా రైలు ప్రమాద అంతటి భీతావహ పరిస్థితులను ఇంకా దేశం మరిచిపోలేకపోతోంది. ఈ దుర్ఘటన 300 మందిని బలితీసుకోగా.. వెయ్యి మందికిపైగా గాయాలపాలయ్యారు. పదుల సంఖ్యలో శవాలు మొన్నటి వరకు దహన సంస్కారాలకు నోచుకోక దీనంగా మిగిలిపోయాయి. ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం నేపథ్యంలో రైలు డ్రైవర్ల గరిష్ట పని గంటలు 12 గంటలకు మించరాదని రైల్వే బోర్డు అన్ని రంగాలకు మార్గదర్శకం జారీ చేసింది. ఇటీవల రైలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఈ నోటీసులు జారీ చేశారు. రైల్వే కార్యకలాపాల భద్రతను పెంపొందించడానికి, సిబ్బంది డ్యూటీ టైమింగ్స్‌కు సంబంధించి దిశానిర్దేశం చేసింది రైల్వే శాఖ. ఇందులో ఒక ట్రిప్ కోసం డ్రైవర్లు, సిబ్బంది టైమింగ్స్ 12 గంటలకు మించకూడదని సూచించారు. నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం, ఎక్కువ సమయం పనిచేయటం వల్ల అలసట కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తీవ్ర ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఈ సర్క్యులర్‌ను జారీ చేసినట్లు సమాచారం. 12 గంటలు నిర్విరామంగా డ్యూటీ చేయటం వల్ల, పని సమయంలో డ్రైవర్లకు భోజనంతో పాటు విశ్రాంతి తీసుకోవడం లేదని కార్మిక సంఘాలు వాపోతున్నాయి. దేశ రైల్వే చరిత్రలో అత్యంత ఘోరప్రమాదాల్లో ఒడిశా రైలు ప్రమాద సంఘటన కూడా ఒకటి. ఒడిశా రాష్ట్రం బహనాగ వద్ద మూడు రైళ్లు ఢీకొన్న ఘటన దేశ ప్రజలందరినీ కలచివేసింది. జూన్ 2న బహనాగ బజార్ రైల్వేస్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో 291 మంది మరణించగా, 1,100 మందికిపైగా గాయపడ్డారు. 4 నెలల తర్వాత 28 గుర్తుతెలియని మృతదేహాలు దహనం చేశారు. 296 మంది ప్రాణాలను బలిగొన్న ఒడిశా రైలు ప్రమాదంలో జూన్ 2న 28 మంది గుర్తుతెలియని వ్యక్తుల మృతదేహాలకు మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ శవాలను కార్పొరేషన్ మహిళా వాలంటీర్లు దహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదం జరిగిన నాలుగు నెలల పాటు ఈ మృతదేహాలను కుటుంబ సభ్యులు తీసుకెళ్లేందుకు రాకపోవడంతో ఇక్కడి ఎయిమ్స్ ఆసుపత్రి మార్చురీలో ఉంచారు. అయితే ఈ 28 మృతదేహాలను ఎవరూ అంగీకరించకపోవడంతో, సీబీఐ ఆదేశాల మేరకు వారి డీఎన్ఏ నమూనాలను సేకరించి దహనం చేసినట్లు అధికారులు తెలిపారు.

# స్కిన్ అలెర్జీలతో బాధపడుతున్న బాబు

- చల్లని వాతావరణంలో ఉండేలా చర్యలు
- చంద్రబాబు ఆరోగ్యంపై ప్రభుత్వ వైద్యుల కీలక నివేదిక


**రాజమండ్రి, శ్రీచక్ర:**

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆరోగ్యానికి సంబంధించి.. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు శనివారం కీలక నివేదికను విడుదల చేశారు. ఆ నివేదికలో చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై జైలు, ప్రభుత్వ అధికారులు చెబుతున్న దానికి భిన్నంగా వైద్యుల నివేదిక ఉండటం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై హైడ్రామా కొనసాగుతోంది. ఇవాళ ఉదయం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు వెల్లడించిన నివేదికలో.. చంద్రబాబు ఛాతీ, చేతులు, మెడ, గడ్డం, వీపుపై దద్దుర్లు, స్కిన్ అలెర్జీలతో బాధపడుతున్నట్లు వెల్లడైంది. ఈనెల 12న సాయంత్రం 4.30 గంటలకు జీజీహెచ్ సూపరింటెండెంట్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు.. అదే రోజు సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు జి.సూర్యనారాయణ, వి.సునీత దేవిలతో కూడిన వైద్య బృందం చంద్రబాబు పరిక్షించింది. అనంతరం ఈ నివేదికను జైలు అధికారులకు అందజేసింది. ఆ తర్వాత చంద్రబాబు చల్లని వాతావరణంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. చంద్రబాబుకు ఐదు రకాల మందులను వైద్య బృందం సిఫార్సు చేసింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై నిన్న జైల్ శాఖ డీఐజీ ఎం.రవికిరణ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. "రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 2,039 మంది ఖైదీలు ఉన్నారు. అందులో చంద్రబాబు నాయుడు ఒకరు. ఆయనది హైప్రొఫైల్ ప్రిజనర్ కావడంతో ప్రత్యేకంగా స్నేహ బ్లాక్‌ను కేటాయించాం. ఆ బ్లాక్ వద్ద జిల్లా ఎస్పీ సహకారంతో పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశాం. ఆయన జైలులో ఆరోగ్యంగానే ఉన్నారు.' అని అన్నారు. అంతేకాకుండా, జైలులో ఇతర ఖైదీలు చంద్రబాబు నాయుడి కనుచూపు మేరలో ఎవరూ ఉండరని, ఎవరైనా ములాఖత్‌కు వస్తే ఆయన అంగీకరించాకే కలిసే అవకాశం ఇస్తున్నామని.. డీఐజీ ఎం.రవికిరణ్ తెలిపారు. చంద్రబాబు జైలుకు వచ్చే సమయానికి 68 కిలోల బరువు ఉన్నారన్న డీఐజీ.. ఆ తరువాత చంద్రబాబు బరువుపై రెండు రకాల స్టేట్‌మెంట్లు ఇచ్చారు. తొలుత 68 కేజీల బరువు ఉన్నారని, ప్రస్తుతం 67 కేజీలు ఉన్నారన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం కారాగారంలో ఉన్న చంద్రబాబు ఆరోగ్యంపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. జైలులో చంద్రబాబు నాయుడు ఎండ వేడిమి కారణంగా డీహైడ్రేషన్‌కు గురికావడం.. అనంతరం ఆయన శరీరంపై పలుచోట్ల దద్దుర్లు రావటం, అలర్జీతో బాధపడటంపై కుటుంబ సభ్యులు, ఆ పార్టీ నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'జైలులో ఉన్న నా భర్త క్షేమం గురించి నాకు ఆందోళనగా ఉంది. ఆయన ఇప్పటికే 5 కిలోల బరువు తగ్గారు. మరో రెండు కిలోలు తగ్గితే ఆ ప్రభావం కిడ్నీలపై పడుతుంది. జైల్లోని నీళ్ల ట్యాంకులు అపరిశుభ్రంగా ఉండటంతో ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోంది. ఇలాంటి భయంకరమైన పరిస్థితుల వల్ల ఆయన ప్రాణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది' అని చంద్రబాబు సతీమణీ నారా భువనేశ్వరి తాజాగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జైలులో ఉన్న చంద్రబాబు ఆరోగ్య పరిస్థితికి సంబంధించి.. నేడు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఇచ్చిన నివేదిక బయటకి వచ్చింది. జైలు అధికారులు, ప్రభుత్వ అధికారులు చెబుతున్న దానికి భిన్నంగా ఆ నివేదిక ఉండడంతో సర్వత్రా చర్చ జరుతోంది. ఆ నివేదికలో చంద్రబాబు ఛాతీ, చేతులు, మెడ, గడ్డం, వీపు తదితర శరీరభాగాల్లో దద్దుర్లు, స్కిన్ అలర్జీ ఉన్నట్టు వైద్యులు నిర్ధారించడంతో చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై ప్రభుత్వం, జైలు అధికారులు చెబుతున్న విషయాలపై ఏదో గోప్యత ఉందనే వాదన పార్టీ అభిమానులు, కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది.

## 24వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి నవరాత్రి సేవమహోత్సవాలు

- ఆలయ నిర్మాత, ప్రముఖ జ్యోతిష్య నిపుణులు రామమూర్తి సిద్ధాంతి

**ఇంజరం, అక్టోబర్ 14(శ్రీచక్ర)**



విఘ్నమస్తు శ్రీ మాత్రే నమః సర్వదేవతా స్వరూప శ్రీ సాయినాధాయ నమః స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ శోభ కృత్ నామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి ఆదివారం 15వ తేదీ నుండి విజయదశమి మంగళవారం 24వ తేదీ వరకు ఇంజరం గ్రామంలోనీ శ్రీశ్రీశ్రీ సమర్ధ సద్గురు సాయినాథ్ మహారాజ్ సన్నిధిలో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారికి నవరాత్రి సేవా మహోత్సవములు నిర్వహిస్తు న్నట్లు ఆలయ నిర్మాత, ప్రముఖ జ్యోతిష్య నిపుణులు రామమూర్తి సిద్ధాంతి తెలిపారు. ఉభయ సంధ్యలలో మీ గోత్రనామములతో విశిష్ట అర్చన సేవ కార్యక్రమములు జరుగును కలశస్థాపన 15వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటల 25 నిమిషాలకు, విశిష్ట కుంకుమార్చన –విశిష్ట దీప సేవ దుర్గాష్టమి 22 వ తేదీ ఆదివారం శమీ పూజ, 24వ తేదీ విజయదశమి మంగళవారం, గ్రామోత్సవం 25వ తేదీ ఏకాదశి బుధవారం మధ్యాహ్నం జరుగుతుందనీ తెలిపారు. పై సేవా కార్యక్రమంలో భక్తులు అందరూ పాల్గొని శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కృప పొందగలరని ఆయన కోరారు.

## చంద్రబాబుకు మద్దతుగా నిరసనలు

**విజయవాడ, శ్రీచక్ర:**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ హైదరాబాద్‌లో మరోసారి నిరసన ప్రదర్శనలు జరిగాయి. చంద్రబాబు అరెస్ట్ ను వ్యతిరేకిస్తూ హైదరాబాద్ లో చంద్రబాబు అభిమానులు, టీడీపీ కార్యకర్తలు 'లెట్స్ మెట్రో ఫర్ సీబీఎన్' కార్యక్రమాన్ని చేపట్టారు. చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్ వరకు నల్ల టీ షర్టులు ధరించి మెట్రో రైల్‌పై ప్రయాణించాలని చంద్రబాబు మద్దతుదారులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మియాపూర్ మెట్రో స్టేషన్ కు టీడీపీ కార్యకర్తలు, చంద్రబాబు అభిమానులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దాంతో.. అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలో పాల్గొనేందుకు చంద్రబాబు మద్దతుదారులు వచ్చారు. దీంతో పోలీసులు ముందస్తుగా అక్కడికి చేరుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకున్నారు. మియాపూర్ మెట్రో స్టేషన్‌ను మూసివేయాలని పోలీసులు అధికారులకు సూచించారు. దాంతో అప్రమత్తమైన మెట్రో అధికారులు సాంకేతిక సమస్య అని చెప్పి మియాపూర్ మెట్రో స్టేషన్ ను కాసేపు మూసివేశారు. మెట్రో స్టేషన్‌ను మూసివేయడంతో ఆగ్రహించిన చంద్రబాబు మద్దతుదారులు మెట్రో స్టేషన్‌లో అధికారులతో వాగ్వాదానికి దిగారు. మంచికే కష్టాలు ఎక్కువ.. తనకే కష్టాలు తెచ్చిపెట్టారని చంద్రబాబు మండిపడ్డారు.శాంతియుత వాతావరణంలో నిరసనలు చేద్దామనుకుంటే.. మెట్రో అధికారులు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. నిరసన కారులను లోపలికి రాకుండా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు.

## చంద్రబాబు విషయంలో టీడీపీ ఆందోళన న్యాయమే

- సీపీఎం ఏపీ కార్యదర్శి వి. శ్రీనివాసరావు

**విజయవాడ, శ్రీచక్ర:**

రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.. ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నాయి.. మరోవైపు చంద్రబాబుపై కుట్ర జరుగుతోందని ఆరోపిస్తున్నారు టీడీపీ నేతలు.. ఇక, ఈ వ్యవహారంపై స్పందించిన సీపీఎం ఏపీ కార్యదర్శి వి. శ్రీనివాసరావు.. చంద్రబాబు విషయంలో టీడీపీ ఆందోళన న్యాయమే అన్నారు.. ఒక రాజకీయ నాయకుడు జైల్లో ఉంటే ప్రభుత్వానిదే బాధ్యత అని స్పష్టం చేశారు.. మరోవైపు.. హామీలను విస్మరించిన ప్రజా ప్రతినిధులను నిలదీయడానికి సీపీఎం ప్రజా పోరుబాట నిర్వహిస్తోందన్నారు శ్రీనివాసరావు.. అనేక ప్రజా సమస్యలను గుర్తించాం.. టిడ్కో ఇళ్లు స్వాధీనం చేయకుండా పతనావస్థకు తెచ్చారని విమర్శించారు. ఇక, విశాఖపట్నంలో క్యాంప్ ఆఫీసు పెట్టి అభివృద్ధి చేస్తారట అని ఎద్దేవా చేశారు. సీఎం ఎక్కడుంటే అక్కడ అభివృద్ధి చేస్తారా..? అని నిలదీసిన ఆయన.. ఇప్పటికీ విజయవాడ, గుంటూరు, తాడేపల్లి అభివృద్ధి జరగలేదు కదా? అని దుయ్యబట్టారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్‌తో రాజీపడి ప్రజలపై భారం వేస్తున్నారని విమర్శలు గుప్పించారు. నవంబర్ 15వ తేదీన విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నారు.. ఆ సభకు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వస్తారని తెలిపారు సీపీఎం ఏపీ కార్యదర్శి వి. శ్రీనివాసరావు.

## నకిలీ స్టాంపులు, భూకబ్జాలపై సిట్

- మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాలినేని

**విజయవాడ, శ్రీచక్ర;**

నకిలీ స్టాంపులు, భూకబ్జాల విషయంలో సిట్ వేయించాం.. సిట్ రిపోర్ట్ కూడా రెడీ అవుతుందని తెలిపారు మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి.. ఒంగోలులో ఈ రోజు మీడియాతో మాట్లాడిన ఆయన.. కలెక్టర్, ఎస్పీలతో ఇప్పటికే ఇదే విషయమై మాట్లాడాం.. నిందితుల్లో మా సొంత పార్టీ సహా ఏ పార్టీ వాళ్లు ఉన్నా ఉపేక్షించేది లేదని చెప్పాం అని స్పష్టం చేశారు. భాద్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.. మా పార్టీలో కావాలని మిస్ లీడ్ చేసి ఎవరిపైనైనా చర్యలు తీసుకుంటే అండగా ఉంటామని.. నేతలు తప్పు చేసి వాళ్లపై చర్యలు తీసుకుంటే ఎవరూ ఏమి చేయలేరని తెలిపారు. జిల్లాలోని నేతలు, కార్యకర్తలతో మొదటి నుంచి తనకు మంచి సంబంధాలు ఉన్నాయని గుర్తుచేసుకున్నారు బాలినేని.. వాళ్ల కోసం అవసరమైతే సీఎం వైఎస్ జగన్ తో మాట్లాడతానన్న ఆయన.. టీడీపీ సింగిల్ గా పోటీ చేయవచ్చు కదా..? అని ప్రశ్నించారు. పొత్తు లేకుంటే ముందుకు వెళ్లలేని పరిస్థితి వాళ్లది (తెలుగుదేశం పార్టీ) అని ఎద్దేవా చేశారు. మరోవైపు.. చంద్రబాబు జైలు విషయంలో టీడీపీ నేతలు కావాలని నానాయాగి చేస్తున్నారని మండిపడ్డారు.. చంద్రబాబును ఇబ్బందులు పెట్టాల్సిన అవసరం తమకు లేదన్నారు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి. కాగా, ఏపీ స్కిల్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉండగా.. ఆయన ఆరోగ్య పరిస్థితిపై టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం విదితమే.

## ప్రధానమంత్రి యోజన పథకం కింద ఏపీకి రూ.2,500 కోట్ల అదనపు నిధులు

- కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా

**విజయవాడ,శ్రీచక్ర:**

ప్రధానమంత్రి యోజన పథకం కింద ఆంధ్రప్రదేశ్ కు ఇతర రాష్ట్రాల కంటే అధికంగా రూ.2 వేల 500 కోట్ల మేర నిధులు ఇచ్చామని తెలిపారు కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా.. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న ఆయన.. నెల్లూరు నగరంలోని వీఆర్ కళాశాల మైదానంలో జరుగుతున్న సింహపురి సేంద్రియ మేళాను ఏపీ మంత్రి అప్పలరాజు, ఎంపీలు బీద మస్తాన్ రావు, జీవీఎల్ నరసింహారావు, మత్స్య శాఖ కమిషనర్ కన్నబాబుతో కలిసి పరిశీలించారు.. సేంద్రియ, మత్స్య ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, చిరుధాన్యాల స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సముద్ర పరిక్రమ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో పర్యటిస్తున్నానని తెలిపారు.. దేశంలో మూడు కోట్ల మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి.. వీరి సంక్షేమం కోసమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారని తెలిపారు.. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని రూ.20 వేల కోట్లతో తీసుకువచ్చారు.. దేశానికి ఎంతో తీర ప్రాంతం ఉంది.. ఒక్క ఆంధ్ర ప్రదేశ్ నుంచి దేశం మొత్తం మీద 30 శాతం సముద్ర ఆహార ఉత్పత్తులు వస్తున్నాయని వెల్లడించారు. సముద్ర పరిక్రమకార్యక్రమంలో భాగంగా రాష్ట్రాలలో పర్యటిస్తున్నాను అని తెలిపారు పురుషోత్తం రూపాలా.. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేయడంతో పాటు స్పెషల్ అండ్ సెంటర్‌లో హార్బర్లను కూడా అభ్యసిలిస్తున్నాం అన్నారు. ఒక గ్రామంలో మత్స్యకార గ్రామంలోకి వెళ్లి మత్స్యకారుల ఇంటికి వెళ్లి కూర్చొని మాట్లాడడం వంటి అవకాశం కేవలం మోడీ ప్రభుత్వంలో సముద్ర ప్రతిని కార్యక్రమం ద్వారానే సాధ్యమైందన్నారు. ఇక, ప్రధానమంత్రి యోజన పథకం కింద ఏపీకి ఇతర రాష్ట్రాల కంటే అధికంగా రూ.2,500 కోట్ల మేర నిధులు ఇచ్చాం.. ఆంధ్రప్రదేశ్ మంత్రి అప్పలరాజు మరో రెండు ప్రాజెక్టులు అడిగారు.. వాటిని కూడా పరిశీలిస్తాం అన్నారు. ఇక, చేపల ఉత్పత్తులను అమూల్ సంస్థ తరహాలో సహకార రంగం ద్వారా మార్కెటింగ్ చేయాలన్నారు.. మత్స్యకారులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు కూడా ఇస్తున్నాం.. ఆంధ్ర ప్రదేశ్ లోని మత్స్యకారులకు కూడా ఈ కార్డులు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా.

# సానుభూతి కోసం టిడిపి సరికొత్త నాటకం

చంద్రబాబు ఆరోగ్యం, వసతులపై కుట్రపూరితంగా అసత్య ఆరోపణలు

వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు బి.వై. రామయ్య

**కర్నూలు, అక్టోబర్ 14(శ్రీచక్ర)**

అవినీతికి పాల్పడి అరెస్టయిన చంద్రబాబుకు సానుభూతి వచ్చేలా టిడిపి నేతలు సరికొత్త నాటకానికి తెరలేపారని వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు, కర్నూలు నగర మేయర్ బి.వై. రామయ్య ధ్వజమెత్తారు. శనివారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులతో కలిసి బి.వై. రామయ్య విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చేసిన అవినీతి కుంభకోణాలు మెల్లగా ఒక్కొకటిగా వెలుగులోకి వస్తుండటం, ఇప్పట్లో చంద్రబాబుకు బెయిల్ వచ్చే అవకాశాలు లేకపోవడం, రోజురోజుకూ నిజానిజాలు ప్రజల్లోకి వెళ్లి చంద్రబాబు పేరు ప్రతిష్టలు దిగజారుతుండటంతో దిక్కుతోచక టిడిపి నాయకులు నయా నాటకానికి తెర లేపారని మండిపడ్డారు. జైలులో చంద్రబాబుకు మాన్యువల్‌లోని నిబంధనల ప్రకారం విఐపి ఖైదీకి కల్పించాల్సిన వసతులన్నీ కల్పిస్తున్నారని, ప్రస్తుతం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న చంద్రబాబు అవినీతి కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఆయన ఆరోగ్యం, వసతులపై టిడిపి కుట్రపూరితంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. జైళ్ళ శాఖ అధికారుల వివరణతో అది దుష్ప్రచారం అని తేటతెల్లం అయిందని, దీంతో టిడిపి నేతల, ఎల్లో మీడియా సానుభూతి ఎత్తుగడ బెడిసికొట్టిందన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సంపాదించిన కోట్ల రూపాయల ప్రజాధనంతో రాష్ట్రానికి అంతర్జాతీయ, జాతీయ న్యాయవాదులను తీసుకొచ్చినా ప్రయోజనం




శూన్యమని దుయ్యబట్టారు. తప్పు చేయకుంటే అరెస్టు చేసే ఉద్దేశం ఎవరికి లేదన్నారు. చంద్రబాబును అవినీతి కేసుల్లో నుంచి కాపాడుకోవడానికి టిడిపిని ఎవరి కాళ్ళ దగ్గరైనా తాకట్టు పెట్టేందుకు సిద్ధమయ్యే లోకేష్ ఢిల్లీ తిరుగుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, మైనారిటీ విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎస్.కే. యూనూస్, బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవుపూజ ధనుంజయ ఆచారి, కటికే కార్పొరేషన్ డైరెక్టర్ గౌతం, విద్యార్థి విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆరోగ్యంపై ఆందోళనగా ఉంది

కర్నూల్లోని సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన టిడిపి నేతలు

చంద్రబాబు అరెస్ట్ పట్ల దేశ వ్యాప్తంగా ప్రజలు స్పందిస్తున్నారన్న నేతలు టీ జీ భరత్

**కర్నూలు, అక్టోబర్ 14(శ్రీచక్ర)**

35 రోజులుగా జైలులో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పట్ల ఆందోళనగా ఉందని కర్నూల్లో టిడిపి నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో పాటు ఇతర నేతలంతా కలిసి నగరంలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు త్వరగా బయటకు రావాలని, ఆయన ఆరోగ్యంగా ఉండాలని పూజలు చేసినట్లు వీరు చెప్పారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అన్యాయంగా చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. ఇప్పటికే ఆయన్ను రెండు రోజుల కస్టడీకి తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలందరికీ తెలుసన్నారు. గత మూడు రోజులుగా ఆయన ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఆయన చాలా బరువు తగ్గారని.. ఇంకో 2 కేజీల బరువు తగ్గితే ఆయన కిడ్నీలకే ప్రమాదమని వారు చెబుతున్నారన్నారు . ఆయనకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఇప్పటికే చంద్రబాబు అరెస్ట్ ప్రభావం దేశమంతా కనిపిస్తోందని, ఇతర రాష్ట్రాలలో కూడా ఆయనకు మద్దతుగా ప్రజలు, ఉద్యోగులు స్వచ్ఛందంగా బయటకు వచ్చి నిరసన తెలుపుతున్నారన్నారు. నిరసన తెలిపే



వారికి ఆటంకం కలిగిస్తున్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వంపై హైదరాబాద్ వాసుల్లో వ్యతిరేకత కనిపిస్తోందన్నారు. త్వరలోనే ఆయన బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాగేశ్వరరావు యాదవ్, నాగరాజుయాదవ్, శ్రీనివాస మూర్తి, సోమిశెట్టి నవీన్, అబ్బాస్, సత్రం రామక్రిష్ణుడు, నరసింహులు, రాజు యాదవ్, రాజ్యలక్ష్మి, ఇతర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐ మెయిన్స్ ఫైనల్ రాత పరీక్ష కేంద్రాలను పరిశీలించిన... కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

మొత్తం 8,521 మంది అభ్యర్థులకు గాను 8,396 మంది అభ్యర్థులు హజరు

**కర్నూలు, అక్టోబర్ 14(శ్రీచక్ర)**

2 రోజుల పాటు (అక్టోబర్ 14, అక్టోబర్ 15) జరగనున్న ఎస్ ఐ మెయిన్స్ ఫైనల్ రాత పరీక్షలు కర్నూలులోని 14 పరీక్ష కేంద్రాలలో మొదటి రోజు ప్రశాంతంగా జరిగింది. శనివారం కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పాటు అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్, కర్నూలు సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్లు సంయుక్తంగా కర్నూలు కేంద్రంలోని ఈ క్రింది 14 పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాలు 14. సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల – సుంకేసుల రోడ్, – కర్నూలు . సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల – సుంకేసుల రోడ్, – కర్నూలు. సిస్టర్ స్టానిస్లాస్ మెమోరియల్ ఇంగ్లీష్ స్కూల్ – సుంకేసుల రోడ్ – కర్నూలు. మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్ (ఏ క్యాంప్) , కర్నూలు, కె.వి.ఆర్. ప్రభుత్వ కాలేజ్ ఫర్ ఉమెన్ – రైల్వే స్టేషన్ రోడ్, కర్నూలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల (టౌన్), కోట్ల సర్కిల్ – కర్నూలు. బృందావన్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ పెద్ద టేకూరు కర్నూలు, అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల దూపాడు కర్నూలు. డా. కెవి సుబ్బారెడ్డి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, దూపాడు కర్నూలు. రాయలసీమ యూనివర్సిటి కళాశాల ఆఫ్ ఇంజనీరింగ్ నంద్యాల రోడ్ – కర్నూలు. జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ – నంద్యాల రోడ్ కర్నూలు. జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ – నంద్యాల రోడ్ కర్నూలు. జి. పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ నందికొట్కూర్ రోడ్ కర్నూలు. రవీంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ నందికోట్కూరు రోడ్ కర్నూలు. ఈ పరీక్ష కేంద్రాలలో పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష జరుగుతున్న తీరును, పకడ్బందీ ఏర్పాట్లు, పోలీసు బందోబస్తును పరిశీలించారు. మొదటి రోజు 14 వ తేది ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు (పేపర్– ), మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు (పేపర్ ) జరిగింది. ఆయా రూట్ లలో, స్ట్రాంగ్



రూమ్ లు, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో అన్ని రకాల భద్రత చర్యలు చేపట్టారు. కర్నూలులోని 14 పరీక్ష కేంద్రాలలో మొత్తం హాజరు కావల్సిన వారు 8,521 మంది అభ్యర్థులు. (పురుష అభ్యర్థులు 7,644, మహిళా అభ్యర్థులు 877 ), హజరైన వారు... 8,396 మంది అభ్యర్థులు. (పురుష అభ్యర్థులు 7,537, మహిళా అభ్యర్థులు 859).హజరు కాని వారు 125 మంది అభ్యర్థులు. (పురుష అభ్యర్థులు 107 మంది, 18 మంది మహిళా అభ్యర్థులు) ఉన్నారు.

# ఈ నెల 19న ఎమ్మిగనూరుకు ముఖ్యమంత్రి రాక

జగనన్న చేదోడు 4 వ విడత కార్యక్రమం లో అర్హులైన లబ్దిదారులకు నిధులు విడుదల చేయనున్న సీ ఎం

జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, అక్టోబర్ 14( శ్రీచక్ర)**

ఎమ్మిగనూరులో ఈ నెల 19 వ తేదీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ఖరారు అయిందని, ఆరోజు జగనన్న చేదోడు 4 వ విడత కింద అర్హులైన లబ్దిదారులకు నిధులు విడుదల చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. సీఎం పర్యటనలో భాగంగా వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీ గ్రౌండ్లో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ, ఆదోని రోడ్ లో హెలిప్యాడ్ స్థలాలను శనివారం జాయింట్ కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నేకేశవ రెడ్డి, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ల తో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో సీ ఎం పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను జగనన్న చేదోడు కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా అధికారులు సమన్వయం తో విధులు నిర్వహించి విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నిర్మాణం, వేదిక,బహిరంగ సభ ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు, ప్రోటోకాల్ పరంగా తీసుకోవలసిన ఇతర ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.. సమయం



తక్కువగా ఉన్నందువల్ల వేగవంతంగా ఏర్పాట్లు చేయాలని జేసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేస్తాం




**పెద్దకడబూరు, అక్టోబర్ 14 (శ్రీచక్ర) :**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేసి, జిల్లాలో పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కురువ గుడిసె నరశింహులు, జిల్లా మీడియా కో ఆర్డినేటర్ అబ్రహాం, ఐఎన్ టీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు బొగ్గుల జోసఫ్, మంత్రాలయం నియోజకవర్గం కో ఆర్డినేటర్ మల్లేష్, మండల కార్యదర్శి ఆనందరాజు స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరులో డీసీసీ అధ్యక్షుడుగా బాబురావు ఎన్నికైన నేపథ్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజవర్గం ఇన్చార్జి బాబురావును కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు ఎన్నుకోవడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. అదేవిధంగా బాబురావు నాయకత్వంలో సైనికుల్లా పని చేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు సైనికుల్లా పని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బాబురావును డీసీసీ అధ్యక్షుడుగా ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే, స్టేట్ జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్, సీడబ్ల్యూసీ మెంబర్ డాక్టర్ ఎన్ రఘువీరారెడ్డి, ఏపీ కాంగ్రెస్ పార్టీ చీఫ్ గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ అధ్యక్షుడు బడేసాబ్, మండల మైనార్టీ అధ్యక్షుడు చాన్ పీరా, మండల ప్రధాన కార్యదర్శి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ కేసు నుంచి బయటకు రావాలని ప్రత్యేక పూజలు


**పెద్దకడబూరు, అక్టోబర్ 14 (శ్రీచక్ర) :**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆరోగ్యం గా ఉండాలని, అక్రమ కేసు నుంచి బయటకు రావాలని శనివారం టీడీపీ మంత్రాలయం ఇంచార్జ్ తిక్కారెడ్డితోపాటు ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, ఉమాపతినాయుడు పెద్దకడబూరు మండల పరిధిలోని తారాపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గిడ్డాంజనేయస్వామికి అమవాస్యను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి కొబ్బరి కాయలు కొట్టి నైవేద్యం సమర్పించారు. ఆలయ అర్చకులు చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని శ్రీ గిడ్డాంజనేయస్వామికి అర్చన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుతో జైల్లో ఉండడం ప్రపంచం మొత్తం బాధపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి బాగాలేనప్పటికీ వైసీపీ నాయకులు హేళనగా మాట్లాడడం తుగ్లక్ పాలనకు నిదర్శనం అన్నారు. బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అక్రమాలు అవినీతి గురించి, చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు గురించి ప్రజలకు తెలియజేస్తామన్నారు. అలాగే ఈ నెల 17న జిల్లాలో యస్టీబీసీ కాలేజి నుంచి కలెక్టర్ కార్యాలయం గుండా ఎన్టీఆర్ విగ్రహం వరకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, నాయకులు మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు, దశరథరాముడు, నరసన్న, అంజి, మహాదేవ, నరసప్ప, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి బోర్లు ఏర్పాటు !

**కోసిగి ,అక్టోబర్ 14 (శ్రీ చక్ర):-**



మండల కేంద్రమైన కోసిగిలోని పుల్కానమ్మ రిజర్వాయర్ దిగువ భాగాన ఎమ్మెల్యే వై బాలనాగరెడ్డి సహకారంతో ఎమ్మెల్యే నిధులతో మరో రెండు కొత్త బోర్లు వేయించినట్లు ఇన్చార్జి ఈవో చంద్రశేఖర్ ,వైయస్సార్సీపి యువ నాయకుడు రాజేష్ తెలిపారు. శనివారం పోలికనుమ రిజర్వాయర్ సమీపంలో గ్రామ సర్పంచ్ అయ్యమ్మ ఆధ్వర్యంలో రెండు ప్రాంతాల్లో బోర్లు ఒకేసారి వేయించారు. రెండు రెండు బోర్లలో మూడించులమేర నీళ్లు పడినట్లు తెలిపారు. గత 15 రోజుల క్రితం 18 లక్షలతో ఎమ్మెల్యే చేతుల మీదుగా పైప్ లైన్ పనులు తాగునీటి భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బోర్లు వేయించగా ప్రస్తుతం రంగప్పకట్టు వద్ద నుంచి నాలుగేని వీధి వరకు పైప్ లైన్ పనులు జరుగుతున్నట్లు తెలిపారు పనులు పూర్తయితే పుష్కలంగా మంచినీళ్లు సరఫరా అవుతుందని రంగప్ప గట్టు చైతన్య స్కూల్ నాడిగేని వీధి మైనారిటీ కాలనీ ఎన్టీఆర్ కాలనీ గాంధీ నగర్ దగ్గర కాలనీ వాసులకు రక్షిత మంచినీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు పైప్ లైన్ పనులు శర వేగంగా జరుగుతుండడంతో గ్రామ ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి మండల ఇన్చార్జి మురళీమోహన్ రెడ్డికి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎస్ అయ్యమ్మ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

# బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



**శ్రీచక్ర, కనిగిరి**

కనిగిరి నుండి తురకపల్లి మీదుగా గుడిపాటిపల్లెకు బస్సు సౌకర్యం కల్పించాలని గుడిపాటిపల్లి, ముప్పలపాడు, కూటగుళ్ల, తురకపల్లి తదితర గ్రామాల ప్రజలు కనిగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ ని కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రతిరోజు నాలుగు ట్రిప్పులు కనిగిరి డిపో నుండి తురగపల్లి మీదుగా గుడిపాటి పల్లెకు ప్రజల సౌకర్యార్థం ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించారని ఆ బస్సు సౌకర్యం వలన ఎంతోమందికి ఉపయోగ ఉన్నదని బస్ సర్వీసు పూర్తిగా తీసేయడం వలన ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులు కనిగిరి నుండి గుడిపాటిపల్లె వెళ్లే గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆటోలకు వెళ్లాలంటే ఆటో డ్రైవర్లు అధిక చార్జీలు డిమాండ్ చేస్తున్నారని, ఆటోలో ప్రయాణం చేసేటప్పుడు ప్రమాదాలు జరిగి కొంతమంది ప్రాణాపయానికి గురవుతున్నారు.గతంలో నాలుగు ట్రిప్పులు తిరిగే బస్సు ఇప్పుడు ఒక ట్రిప్పు కూడా రావడంలేదని తిరిగి మా గ్రామాలకు బసౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను విన్న కనిగిరి డిపో మేనేజర్ గతంలో మాదిరిగానే కనిగిరి నుండి తురకపల్లి మీదుగా బస్సు సౌకర్యం పునరుద్ధస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మండల సింగల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు,కటికల వెంకటరత్నం, ప్రభుత్వ ఉద్యోగులు దుగ్గెంపూడి రామిరెడ్డి, దిబ్బమడుగు వెంకటేశ్వర్లు, పూలుకూరి నీలార్మ్ స్ట్రాంగ్, అన్నపురెడ్డి జయరాంరెడ్డి, కాకర్ల రమణయ్య,ఎంపీటీసీ నాగేశ్వరరావు,పాపిజెన్నీ రమణారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ పద్మ, కూటగుళ్ల, ముప్పళ్లపాడు, గుడిపాటిపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయిబాబా వారి దేవస్థానం

## దేవి శరన్నవరాత్రి మహెూత్సవ ఆహ్వానం



**శ్రీచక్ర- కనిగిరి**

కనిగిరి శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానం నందు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి అనగా 15/10 /2023 నుండి విజయదశమి వరకు అనగా 24/10/2023 వరకు ప్రతిరోజు స్వామివారికి అభిషేకములు,ప్రత్యేక పూజలు నిర్వహించబడును. తిరుమల వేద పండితులతో ఉదయం చండీ హెూమము, సాయంత్రము అమ్మవారికి విశేషముగా సామూహిక సహస్ర నామ కుంకుమార్చన అను కార్యక్రమములు జరుగుచున్నవి. 15/10/2023 ఆదివారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు మహాగణపతి పూజ పుణ్యాహవాచన నవ కలశ స్థాపన ఆదిత్యాది నవగ్రహ స్థాపన చండీ హెూమము పుష్పార్చన మహనివేదన మహా మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం కలదు. భక్తులు పాల్గొనవలసినదిగా ఆలయ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు విజ్ఞప్తి చేశారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించండి ప్రాణాలను కాపాడుకోండి పట్టణ ఎస్ఐ



**శ్రీచక్ర మార్కాపురం**

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అంటున్న పట్టణ ఎస్సై కోటేశ్వరరావు పట్టణంలోని మార్కెట్ యార్డు సమీపంలో గల జాతీయ రహదారిపై పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేశారు. హెల్మెట్ ధరించకుండా సరైన పత్రాలు లేకుండా అతివేగంగా వెళుతున్న వాహన చోదకులకు ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనంపై ప్రయాణించరాదని, సరియైన పత్రాలు లేకుండా రోడ్డుపైకి వాహనాలను తీసుకురాకూడదని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు వహిస్తూ రహదారులపై వాహనాలను నడపాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా రహదారులపై ప్రయాణించడం నేరమని అట్టి వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అవసరాలపై నిత్యం ప్రయాణం చేసే వాహన చోదకులు క్షేమంగా గమ్యం చేరాలంటే తప్పనిసరిగా జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ తనిఖీలలో ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణుడు, హెడ్ కానిస్టేబుల్ అల్లావుద్దీన్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# ప్రమాద సూచికల బోర్డు ఏర్పాటుచేసిన ఎస్ఐ శివ నాగరాజు






**శ్రీచక్ర- హనుమంతునిపాడు**

నో యాక్సిడెంట్ డే సందర్భంగా హనుమంతుని పాడు ఎస్ ఐ ఆధ్వర్యంలో ఒంగోలు నంద్యాల హైవే వెములపాడు అడ్డరోడ్ ఘాట్ వద్ద తరచుగా యాక్సిడెంట్లు జరుగుతున్న ప్రదేశాలలో హైవేపై ప్రమాద జరుగు సూచికల బోర్డు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మహమ్మద పురం గ్రామ సర్పంచి, వేములపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలపై ప్రజా ఓటు సేకరణ

## మొదటి ఓటు వేసిన ఎంపిటిసి ఉడుముల వెంకటసుబ్బారెడ్డి

**శ్రీచక్ర హనుమంతునిపాడు**

రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం యొక్క ఒత్తిడికి రాష్ట్ర నిర్వహణ కోసం అప్పులు తెచ్చుకునే భాగంగా ప్రజలపై విద్యుత్ బారాలను వివిధ చార్జీల మీద వేల కోట్ల రూపాయలు దోపిడీని నిరసిస్తూ హనుమంతునిపాడు మండల కేంద్రంలో ప్రజా ఓటు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హనుమంతునిపాడు ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి తన మొదటి ఓటు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రైతులకు విద్యుత్తు బారాలు మోయలేనివిగా ఉండకూడదని కరెంటు చార్జీలు గతంతో పోలిస్తే రెండు రెట్లు అదనంగా ప్రజలు చెల్లిస్తున్నారని ప్రభుత్వం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల కళ్ళు కప్పి దొడ్డిదారిన సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై వేలకోట్ల రూపాయలు భారం మోపుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలందరూ ప్రశ్నించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో మొబైల్ ఫోన్ కు రీఛార్జి ముందస్తు ఎలానో కరెంటు మీటర్ రీఛార్జి కూడా ఉంటుందని స్మార్ట్ మీటర్ల ముప్పు వ్యవసాయానికి తీవ్రంగా నష్టం చేస్తుందని అన్నారు. రైతులను కూలీలను సామాన్య మానవుడిని పై భారాలు వేసి కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తున్న ప్రభుత్వం ఎవరి సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తుందో ప్రజల ఆలోచించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడికి తల వచ్చి రాష్ట్ర ప్రజలపై భారాలు వేయటం మాట తప్పడం మడం తిప్పడం కాదని ప్రశ్నించారు. స్వర్గీయ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులందరికీ ఉచిత విద్యుత్ ఇస్తే జగన్మోహన్ రెడ్డి దానికి విరుద్ధంగా నిర్ణయాలు చేయటం ఎవరు ప్రయోజనం కోసం ప్రశ్నించారు. గ్రామ మాజీ సర్పంచ్ మురహరి నరసయ్య మాట్లాడుతూ ప్రజలు వాడుకునే విద్యుత్తు కన్నా కూడా అదనంగా చెల్లిస్తున్నటువంటి సబ్ చార్జీలు బాదుడే ఎక్కువగా ఉంద ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పున పరిశీలించి విద్యుత్తు చార్జీల వద్దన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కత్తి ఏబు,సభ్యులు పలికినేటి ఏలియా, గురునాథం రాములు, దారా నారాయణ, గుమ్మ కొండయ్య, ఆంద్రా వినయ్, కత్తి మత్తయ్య, కొండారెడ్డి నారాయణరెడ్డి, రాజారావు తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు ఉద్యోగం మరియు ఉపాధి అవకాశాలు కల్పించాలి- అధ్యక్షుడు దోసపాటి నరసయ్య

**శ్రీచక్ర, కనిగిరి**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని గూగుల్ కంప్యూటర్ ఆవరణలో శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమం కార్యాలయం నందు శనివారం జరిగిన కార్యక్రమంలో దివ్యాంగులకు ఉద్యోగం మరియు ఉపాధి అవకాశాలు గురించి అధ్యక్షుడు దోసపాటి నరసయ్య చర్చించడం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలోనే దివ్యాంగులు ఉపాధి లేక వారి సమస్యను తీర్చే నాధుడే లేక అనేక సమస్యల గురై మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా ఎంతోమంది దివ్యాంగులు డిగ్రీ,పీజీ, పీ.హెచ్. డి చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు లేక ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులపై దృష్టి సాధించి దివ్యాంగులకు రావాల్సిన ఐదు శాతం రిజర్వేషన్ ప్రకారం కేంద్ర, రాష్ట్రలు ప్రభుత్వలు ఉద్యోగాల్లో కావచ్చు, పథకాలలో కావచ్చు దివ్యగులకు అవకాశాలు కల్పించి వారి జీవన నైపుణ్యాన్ని మెరుగుపరిచి, తక్షణమే ప్రభుత్వ మేనిఫెస్టో ప్రకారం 21 రకాల దివ్యాంగుల ను అనుసరించి నైపుణ్య అభివృద్ధిలో కూడా దివ్యాంగులకు అభివృద్ధిపరిచి ఉద్యోగ అవకాశాలు మరియు ఉపాధి కల్పన చేకూర్చాలని శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సమస్త జనరల్ సెక్రెటరీ రెడ్డి సంధ్య, కనిగిరి మండల దివ్యాంగుల అధ్యక్షులు పాలూరి వెంకటేశ్వర్లు,సెక్రెటరీ ఇండ్ల రమణయ్య, ఉపాధ్యక్షులు ఇంద్ర కంటి దేవ సహాయం, శ్రీధర సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్ పుట్టినరోజు సందర్భంగా స్నేహ హస్తం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**శ్రీచక్ర, కనిగిరి**

కనిగిరి ప్రముఖ డాక్టర్ పెరుగు మురళి కృష్ణ వారి సతీమణి హరిత జన్మదిన సందర్భంగా స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లింగారెడ్డిపల్లి లో 11 సంవత్సరాలుగా మంచం పై ఉంటున్న వ్యక్తికి డాక్టర్ పెరుగు మురళి కృష్ణ వీల్ చైర్ అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ కనిగిరి పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో అభాగ్యులకు ఆసరాగా నిలుస్తూ నిత్యం పనిచేస్తున్న స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు సేవ ఎనలేనిదని అన్నారు, మానవసేవే మాధవ సేవ అన్న దృక్పథంతో నేడు వారి సతీమణి పుట్టినరోజు సందర్భంగా ఈ చిరు సేవా కార్యక్రమం జరిగినట్లు తెలిపారు ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు మాట్లాడుతూ కనిగిరి పట్టణంలో ప్రముఖ డాక్టర్, మెడికల్ బోర్డు మెంబర్ గా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నిత్యం ప్రజలతో మమేకమై ప్రజాసేవ కోసం పరితపిస్తున్న డాక్టర్ పెరుగు మురళి కృష్ణ వారి సతీమణి జన్మదినం సందర్భంగా 11 సంవత్సరాలుగా మంచానికి పరిమితమై ఉంటున్న సీమోనుకు వీల్ చైర్ అందించడం వారి సేవాగుణానికి నిదర్శనం అని అన్నారు వారు ఇలానే నిరంతరం ప్రజలకు సేవను అందిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.స్వయంగా డాక్టర్ మురళీకృష్ణ సతీమణి సీమోను ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీకృష్ణ సతీమణి హరిత, విద్యాధర్, బాల కృష్ణ, మేకల శ్రీను స్నేహహస్తం సభ్యులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# పి ఎల్ పి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయు డి కి సన్మానం

**శ్రీచక్ర మార్కాపురం**

పట్టణంలోని బీసీ భవన్ లో స్పందన ఫౌండేషన్ వారు అందించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పిన్నిక ప్రసాద్ సన్మాన సభను బీసీ మిత్రులు నిర్వహించారు సమాజంలో ఉన్నటువంటి ఉన్నత స్థానాన్ని గౌరవాన్ని పొందిన బీసీ మిత్రుల యొక్క గౌరవాన్ని ఇనుమడింప చేయడంలో భాగంగా ఇటువంటి సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పి ఎల్ పి యాదవ్ తెలిపారు ఒక ఉత్తమ ఉపాధ్యాయుడిగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నటువంటి పిన్నిక ప్రసాద్ వంటి ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అచ్చయ్య గౌడ సంఘ నాయకులు రంగస్వామి గౌడ్ రజక సంఘం నాయకులు శ్రీనివాసులు సూర్య బలిజ సంఘం నాయకులు మద్దెల సీతారామయ్య పురుషోత్తం నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘ నాయకులు డిపి వెంకటేశ్వర్లు వంకేశ్వరం శ్రీనివాస్ నూర్ భాషా సంఘ నాయకులు ఆదాం సాహెబ్ డి మస్తాన్ ముదిరాజు సంఘ నాయకులు మర్రిబోయిన చిన్నయ్య యాదవ్ సంఘ జిల్లా నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ ముంగమూరి పోలయ్య యాదవ్ ఎన్నిక నాగేశ్వరరావు యాదవ్ బీసీసీ క్రిస్టియన్ సంఘ నాయకులు రాజకుమార్ న్యాయవాదులు విజయవర్ధన్ నాగార్జున యాదవ్ పిన్నిగా శివకుమార్ బండ్లమూడి కాశి రాజు పిన్నిక కృష్ణ దొండపాటి వెంకటేశ్వర్లు జింకల నరసింహారావు మీసాల గంగయ్య తాళ్ల అల్లూరయ్య నాగం రామకృష్ణ బుర్రి వెంకటేశ్వర్లు ఓబీనబోయిన లక్ష్మీనారాయణ మరియు పలువురు బీసీలు పాల్గొన్నారు



# గుట్కా మట్కా గ్యాంబ్లింగ్ పై కఠిన చర్యలకు రాచమల్లు ఎస్పీకి వినతి

**3 నెలల్లో కఠినంగా నిర్మూలన చర్యలకు డిమాండ్**

**తనపై వస్తున్న ఆరోపణలపై ఆవేదన**

**ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి,**

**ప్రొద్దుటూరు అక్టోబర్ 14శ్రీచక్ర;**

ప్రొద్దుటూరు పరిధిలో ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణా, గ్యాంబ్లింగ్, మట్కా, గుట్కా, క్రికెట్ బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలు ఏవి కూడా ఉండకూడదని మూడు నెలల లోపల వాటిని నిర్మూలించేలా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తన ప్రజా ప్రతినిధులతో కలిసి కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ కు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు, ప్రతిపక్ష పార్టీ వారు చేస్తున్నవి అన్ని కూడా తనపై చేస్తున్న ఆధారం లేని ఆరోపణలే అని ఆవేదన వ్యక్తం చేశారు,ప్రొద్దుటూరు ను జూదరహిత కేంద్రంగా చేయాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు, లేని పక్షంలో తగిన చర్యలైన కనిపించాలని తెలిపారు, క్రికెట్ బెట్టింగ్ లో వైకాపా వాళ్లు తెదేపావళి కాకుండా సాధారణ ప్రజానీకం కూడా ఉన్నట్లు తెలిపారు,ప్రొద్దుటూరులో నా ఆధ్వర్యంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు టీడీపీ నేతలు ఆరోపణలు ఖండిస్తూ తన తల్లిదండ్రులపై కూడా ఒట్టు వేసుకొని చెబుతున్నానని అలాంటి నీచ చర్యలకు రాచమల్లు పాల్పడని తెలిపారు,రాష్ట్రంలో ఎక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరగనట్లు రాద్ధాంతం కేవలం ప్రొద్దుటూరులోని అది కూడా నా యొక్క హయాంలోనే మొదలైనట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన చెందారు, తాను చేస్తున్నది.రియల్ ఎస్టేట్ వ్యాపారం, ప్రజాసేవ మాత్రమేనని అన్నారు,విపక్షాలు అవినీతి ఆరోపణలు చేస్తే సీబీఐ విచారణ చేయాలని విశాఖ కు వెళ్లి సిబిఐ అధికారులకు వినతిపత్రం ఇచ్చి తనపై తానే విచారణ కోరినట్లు తెలిపారు,జూద రహిత ప్రొద్దుటూరు గా చూడాలనే ప్రజాప్రతినిధులతో కలిసి వచ్చి ఎస్పీని కోరడం జరిగిందన్నారు, అసాంఘిక చర్యల నిర్మూలన దిశగా చర్యలు తీసుకోవాలని ఎస్పీని కలిసి విన్నవించావని,చర్యలు తీసుకోకపోతే ప్రశ్నిస్తాం, తామే



పోరుబాట పడతాం అని పోలీస్ శాఖను పరోక్షంగా హెచ్చరించారు, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన కోసం సామూహికంగా కదిలి వచ్చాం అని తెలిపారు,ఖద్దరు, ఖాకీ రెండు ఒకటిగా పని చేస్తాయి అని తెలిపారు, ఎప్పుడూ కూడా అసాంఘిక శక్తులకు అండగా ఎటువంటి ఫోన్లు కూడా పోలీసు అధికారులకు రావాలని హామీ ఇచ్చారు,రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తిత్వ హననం చేస్తే ఇక సహించేది లేదు అని అన్నారు,అంబేద్కర్ తెలిపిన ప్రకారం నిజాన్ని ప్రచారం చేయకపోతే అబద్ధం రాజ్యం ఏలుతుందని అందుకోసమే తాను నిజాన్ని తెలిపేందుకే బయటికి రావడం జరిగిందన్నారు.

# చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో 800 మందికి అన్నదానం

**ప్రొద్దుటూరు , అక్టోబర్ 14 శ్రీచక్ర:**

సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ప్రొద్దుటూరు కృష్ణలయ కమిటీ చైర్మన్,షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద శనివారం దాదాపు 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు గత 19 నెలలుగా అన్నదానం నిర్వహిస్తున్న చల్లా రాజగోపాల్ ఔదార్యాన్ని కొనియాడారు. అనంతరం చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ తనకు దేవుడు ఇచ్చిన శక్తి మేరకు పరోపకారం చేస్తానని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చల్లా మనోహర్ యాదవ్, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు రామచంద్ర రాజు, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, సోమాపురం చక్రవర్తి యాదవ్, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, గంగాధర్ యాదవ్, జయచంద్ర యాదవ్, నల్లం రవిశంకర్, సీతంపల్లి రమణ, బంగి శివ, ట్రైలర్ ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి, ఏసు



నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు ఆమరణ నిరాహార దీక్ష

పాల్గొని సంఘీభావం తెలిపిన మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి దంపతులు, రాష్ట్ర రైతు నాయకులు బొల్లినేని వెంకట రామారావు, బొల్లినేని వెంకటసుబ్బయ్య, అబ్బాయి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ చక్ర ఉదయగిరి కొండాపురం**

కొండాపురం మండలంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మావిళ్ళపల్లి ఓంకారం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రెండవ రోజు అమరణ నిరాహార దీక్ష నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు సూచనల మేరకు స్థానిక మండల కన్వీనర్ ఓంకారం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చెరుకూరి నవీన్, మణికుమార్, చాగంటి కృష్ణ తదితరులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు కంభం విజయరామరెడ్డి దంపతులు, బొల్లినేని వెంకట రామారావు, బొల్లినేని వెంకటసుబ్బయ్య, అబ్బాయి నాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ శాసనసభ్యులు కంభం విజయరామీరెడ్డి రెండవ రోజు నిరంతరాయంగా కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న నేతలకు పూలమాలవేసి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిరాహార దీక్షకు కూర్చోవడం జరిగిందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఏనాడు 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదని కేవలం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేశారని తెలిపారు. అటువంటి మహా నాయకుడిని కేవలం రాజకీయ కక్షలో భాగంగానే స్కిల్ డెవలప్మెంట్ స్కీం లో ఎటువంటి అవినీతి పాల్పడకపోయినా సిఐడి అధికారులను అడ్డం పెట్టుకొని అవినీతికి పాల్పడినట్టు చిత్రీకరించి అక్రమ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు. ఇటువంటి దుర్మార్గమైన ఆలోచనలు వైసీపీ ప్రభుత్వం మానుకోవాలని లేకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి రాష్ట్రంలో అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం రాజకీయకాక్ష సాధింపులు అక్రమ కేసులో దౌర్జన్యాలు అరాచకాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.అంతేకాకుండా వైసీపీ నాయకులు కనుసనల్లో ఇసుక మాఫియా గ్రావెల్ మాఫియా తెల్లరాయి మాఫియా,భూ కబ్జాలు పాల్పడుతూ రాష్ట్ర సంపాదన దోచుకు తింటున్నారని మండిపడ్డారు. వీటన్నిటిని ఎత్తి చూపించినటువంటి ప్రతిపక్ష తెలుగుదేశం నాయకులు పై దాడులు దౌర్జన్యాలు అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి సైకో జగన్ రెడ్డి ఎన్ని కుట్రలో కుతంత్రాలు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎవరో భయపడరని అంతకు రెండేంతలుగా ఉత్సాహంతో ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు సైకో జగన్ రెడ్డిని తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.దేశంలోనే ఒక విజనరీ కలిగిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని అందుకనే ప్రపంచ దేశాల్లో సైతం నారా చంద్రబాబు నాయుడుకు మద్దతుగా సంఘీభావం తెలుపుతున్నారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేసి హైదరాబాదును ప్రపంచ పటంలో ఒకటిగా గుర్తించే విధంగా తీర్చిదిద్దన మహానాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.వినాశకాలే విపరీత బుద్ధి వైసీపీ ప్రభుత్వం అరాచక పాలన పరాకాష్టకు చేరిందని అందుకే ఇటువంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతుంది అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలో కూతంత్రాలు చేసిన మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లాగా బయటికి వస్తారని అన్నారు. భవిష్యత్తులో ఎప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీనీ రాష్ట్ర ప్రజలు గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అరాచకాలు పరాకాష్టకు చేరాయని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత నాలుగేళు ్లగా ప్రతిపక్ష నాయకులను కార్యకర్తలను అక్రమ కేసులు



బనాయిస్తూ పలువురిని జైలుకు పంపించడం జరిగిందని తెలిపారు .అలాగే స్కిల్ డెవలప్మెంట్ స్కీం లో ఎటువంటి అవినీతికి పాల్పడకపోయినా కేవలం రాజకీయ కక్షలో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ను అక్రమ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. కానీ వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలో కూతంత్రాలు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతకు రెండేంతలు ఉత్సాహంతో కష్టపడి పనిచేసి భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నాయకుల అరాచకాలకు తగిన మూల్యం చెల్లించడం ఖాయమని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రెండవ రోజు నిరంతరాయంగా తెలుగుదేశం శ్రేణులు ఆయన విడుదల అయ్యేంతవరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టటం అంతేకాకుండా వారి ఆరోగ్య పరిస్థితి పల్స్ పొడ తగ్గటం జరిగిందని తెలిపారు. డాక్టర్లు పరిశీలించి ఆరోగ్య పరిస్థితి బాగోలేదని విరమించడం మంచిదని తెలిపిన నారా చంద్రబాబు నాయుడు బయటకు వచ్చేంతవరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టేది అని తేల్చి చెప్పడంతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు వారి ఆరోగ్య పరిస్థితి పై భయాందోళన గురవుతున్నారు అని అన్నారు.వైసిపి నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం వలే తిరిగి వస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య, వెంకటాద్రి, సర్పంచ్ మాచర్ల, గద్దె రాఘయ్య రమేష్, మోహనరావు, పోలినేని రమేష్, పోలినేని చంద్రబాబు నాయుడు, తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మెట్టుకూరు చిరంజీవి రెడ్డి

**శ్రీ చక్ర ఉదయగిరి కలిగిరి**

కలిగిరి మండలం లోని నర్సారెడిపాలెం గ్రామానికి చెందిన మన కార్యకర్త హాస్పిటల్ లో ఉన్నారని తెలుసుకొన్న మన ప్రియతమ ప్రజానేత మెట్టుకూరు చిరంజీవి రెడ్డి హాస్పిటల్ కి వెళ్ళి పరామర్శించారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు. అనంతరం మండలం లోని కలిగిరి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త మల్లిశెట్టి సుబ్బయ్య అల్లుడు గుండె సంబంధిత సమస్యతో హాస్పిటల్ లో ఉన్నారని తెలుసుకోవడంతో వెంటనే ఆయన హాస్పిటల్ కి వెళ్ళి పరామర్శించారు. అంతేకాకుండా వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు.



# మతిస్థిమితం లేని కొడుకు తండ్రిని దారుణ హత్య



**శ్రీచక్ర మార్కాపురం**

మండలంలోని రాయవరం సచివాలయం 2 పరిధిలోని దుర్గమ్మ కాలనీ నివాసముంటున్న 56 సంవత్సరాల పత్తిపాటి బాల భద్రా చారి మా ఆయన కుమారుడు పత్తిపాటి గురునారాయణ 26 సంవత్సరాలు మానసిక పరిస్థితి బాగా లేక తండ్రి వద్దనేఉంటున్నాడు ఈరోజు తెల్లవారుజామున మూడు గంటల సమయాన తండ్రిని నిద్ర లేపి ఆరు బయటకు పోదాం అని చెప్పి ఇంట్లో ఉన్న కత్తిని తీసుకొని వెళ్లి మార్గమధ్యంలో తండ్రిని కత్తితో తలకు వెనకవైపులా పొడవడంతో రక్తం మడుగులో పడి కొద్దిసేపు మరణించాడు అనంతరం తాను కూడా మెడపై గొంతు కోసుకున్నాడు అటువైపుగా వెళ్తున్న స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో రక్తం మడుగులో ఉన్న కొడుకును జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ కు తరలించారు ఈ హత్యకు గల కారణం మానసిక స్థితి బాగా లేకనే ఈ హత్య చేసి ఉంటారని స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపారు డి.ఎస్.పి వీర శివారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు దర్యాప్తు చేస్తున్న సిఐ రాజేష్ కుమార్ రూరల్ ఎస్సై వెంకటేశ్వర నాయక్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ పాల్గొన్నారు

# మన ఊరు-మన ఉగ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఉగ్ర నరసింహారెడ్డి

**శ్రీచక్ర- హనుమంతునిపాడు**



హనుమంతునిపాడు మండలం, కొండారెడ్డిపల్లి గ్రామంలో మన ఊరు-మన ఉగ్ర ,కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మ చిన్న కొండయ్య , కొండపరెడ్డి రమణారెడ్డి, సుంకిసాల కృపయ్య, వెంకటస్వామి, దాస్ రిటైర్ టీచర్, మరియు మండల తెలుగుదేశం నాయకులు గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి,చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, గోరా వెంకటరంగయ్య, పగడాల శ్రీరాములు రెడ్డి, కూరాకు బాల నారాయణ, సాని కొమ్ము బ్రహ్మారెడ్డి, గాయం కృష్ణారెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, కాటేపల్లి చిన్న ఆవులయ్య ,టైలర్ నారాయణ, మాస పోగు ఎర్రయ్య, శావలి వెంకటేశ్వర్లు, దేవి రెడ్డి రాజారామిరెడ్డి, దోసపాటి బ్రహ్మంగౌడ్, మల్లెల తిరుపతయ్య, బలసాని కోటయ్య, తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రం నుంచి చంద్రబాబు దూరం చేసిందికే జగన్ కుట్ర

తక్షణమే మెరుగైన అధునాతన వైద్యం అందించాలి

రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లపోతుల నాగరాజు డిమాండ్

**ప్రొద్దుటూరు అక్టోబర్ 14శ్రీచక్ర;**

ప్రజా నాయకుడు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి 34 రోజులుగా జైలుకే పరిమితం చేసి కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రజా క్షేత్రానికి చంద్రబాబును దూరం చేసేందుకే జగన్ కుట్ర చేస్తున్నారని తక్షణమే చంద్రబాబు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి తరలించి మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబు ఆరోగ్యపరంగా దెబ్బకొట్టే ప్రయత్నంలో జగన్ కుట్ర చేస్తున్నారని ఆయన అభిప్రాయ పడ్డారు. దీర్ఘకాలంగా ఆయనకున్న చర్మ సంబంధిత సమస్య కారణంగా వేడి నీళ్ళు అందించమని త్వరగా తిరస్కరించడం దుర్మార్గం చర్య అని తెలిపారు. రాజమండ్రిలో వాతావరణ మార్పుల వల్ల చంద్రబాబు డి హైడ్రేషన్ గురి అయ్యేంతవరకు వైద్యం ఎందుకు అందించలేదో స్పష్టం చేయాలన్నారు. దీన్ని బట్టి చూస్తుంటే తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్లో ఇదంతా జరుగుతుందని చంద్రబాబు పై తప్పుడు నివేదికల మర్మం కూడా తెలపాలున్నారు. చంద్రబాబు హెల్త్ రిపోర్టును వైద్యులు ఇవ్వాల్సింది పోయి జైలు డీజీపీ, సూపర్నెంట్ ఇవ్వడం దేనికి సంకేతం అన్నారు. మీరు బ్లడ్ షుగర్ పరీక్షలు ఎందుకు చేయలేదన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు ను తక్షణమే సూపర్ స్పెషాలిటీ తరలించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు గారికి ఎటువంటి హాని జరిగిన దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కడప జిల్లా కార్యదర్శి యమ్మనూరు ఆంజనేయులు, ప్రొద్దుటూరు తెలుగు యువత పట్టణ ఉపాధ్యక్షుడు సునీల్ రెడ్డి, కార్యదర్శి పల్లా సాయిరాం, హర్ష రెడ్డి, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



# మాతృభూమికి, మాతృదేశానికి యువత రక్షణ కవచంలా ఉండాలి!



**భీమవరం అక్టోబర్ 13:శ్రీ చక్ర**

ప్రతి విద్యార్థి మాతృభూమికి, మాతృదేశానికి రక్షణ కవచంలా ఉండాలని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఏఐసిటిఈ సూచనలు మేరకు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమ ప్రాంతాల్లోని మట్టిని ధాన్యాన్ని తీసుకువచ్చి అమృత కలశం లో నింపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువతను దేశభక్తియుతంగా, దేశ రక్షణ కు ఉపయోగపడేలా తీర్చిదిద్దేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించేలా చేస్తున్నారని, ఇది విద్యార్థులను ఎంతగానో ప్రభావితం చేస్తుందని ఆయన ప్రశంసించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య లు మాట్లాడుతూ తమ విద్యార్థులు సేకరించిన మట్టితో నింపిన అమృత కలశాన్ని జేఎన్టీయూ కాకినాడ వారికి అందించడం జరుగుతుందన్నారు. జాతీయ జెండాలతో సమైక్యత నినాదాలతో విద్యార్థి లోకం ఉత్సాహభరితంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కూడా పాల్గొన్నారు.

# దూసనపూడిలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**వీరవాసరం అక్టోబర్ 14 శ్రీ చక్ర**

భీమవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు శనివారంఉదయ దూసనపూడి గ్రామం లో వీరవాసరం మండలం వైయస్సార్సీపి కన్వీనర్ కడలి ధర్మారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గ్రామ అధ్యక్షుడు సవరం సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పొక్కాలమ్మ ఆలయానికి 250 కేజీలతో భారీ త్రిశూలాన్ని విరాళంగా అందజేసిన సర్పంచ్ కె రామచంద్ర రెడ్డి

9 లక్షలు విలువైన అమ్మవారికి వెండి వస్తువులు బహుకరణ

**తిరుచానూరు, అక్టోబర్ 14 (శ్రీచక్ర)**



తిరుచానూరు గ్రామదేవత శ్రీ పొక్కాలమ్మ ఆలయానికి స్థానిక సర్పంచ్ కే. రామచంద్రారెడ్డి దంపతులు రూ 9 లక్షల విలువైన వెండి సామాగ్రి కానుకగా శనివారం అందించారు. 6 కేజీల వెండితో తయారు చేసిన అమ్మవారికి కిరీటం, నాగపడగ,శూలం ఇతర పూజ సామాగ్రి కానుకగా అందించారు. అలాగే ఆలయం ప్రాంగణంలో 250 కేజీలతో తయారు చేసిన భారీ త్రిశూలాన్ని ఆలయానికి బహుకరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి త్రిశూలాన్ని ప్రతిష్టించారు. అలాగే శ్రీ పొక్కాల అమ్మకు కిరీటం, త్రిశూలం, నాగ పడగ అలంకరించారు. దాత సర్పంచ్ కె.రామచంద్ర రెడ్డి ని ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు ఎంపీటీసీ నరేష్ రెడ్డి, వార్డు నెంబర్ మునేంద్ర రాయల్, బ్రాహ్మణ పట్టు యోగానంద రెడ్డి, పలురు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తిరుచ్చి పై ఊరేగిన శ్రీ సూర్యనారాయణ స్వామి

**తిరుచానూరు, అక్టోబర్ 14 (శ్రీచక్ర)**



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ పుష్కరిణి ఒడ్డున కొలువైన శ్రీ సూర్యనారాయణ స్వామి శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చి పై మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందుచేశారు. స్వామివారి హస్త నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా స్వామివారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారి ఉత్సవర్లను వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. సాయంత్రం శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఉత్సవర్లను శోభాయమానంగా అలంకరించి ఉంజల్ సేవ నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు తిరుచ్చి పై కొలువుదీరి తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని కర్పూర హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో ఏవిఎస్వో శైలేంద్ర బాబు, ఏఈవో ప్రభాకర్ రెడ్డి, సూపరిండెంట్లు శేషగిరి, మధుసూదన్, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, విఐ రామ్మోహన్, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, అశోక్, గణేష్, సూభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16 నుండి ఈవిఎంల ఫస్ట్ లెవెల్ చెక్

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనాలి ..

జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**భీమవరం: అక్టోబరు 14, శ్రీ చక్ర**

ఈ నెల 16వ తేది నుండి 40 రోజులపాటు ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఈవిఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ జరిగే విధానంపై పూర్తిగా వివరించారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్ కోసం పకడ్బందీగా ఏర్పాట్లును చేయడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు జరుగుతుందని, 24 టేబుల్స్ ఏర్పాటు చేస్తామని, ఆయా టేబుల్లో డిటి, పంచాయతీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్ లను ఉంచడం జరుగుతుందన్నారు. బెల్ కంపెనీ నుంచి 12 మంది ఇంజనీర్లు వస్తారని వారి ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ జరుగుతుందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు నుంచి ఫోటోలతో ఆథరైజేషన్ లెటర్ తీసుకురావాలని, వారికి మాత్రమే ఫస్ట్ లెవెల్ చెకింగ్ కి ప్రవేశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రతినిధులకు గుర్తింపు కార్డులను ఇవ్వడం జరుగుతుందని, ఈవిఎం గోడౌన్ లోనికి సెల్ ఫోన్ అనుమతి లేదని తెలిపారు. ఈవీఎంలతో మాక్ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత పార్టీల ప్రతినిధులు స్వయంగా ఈవీఎం బట్టలను నొక్కి ఓటు చెకింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. పనితీరు సక్రమంగా ఉన్న



వాటికి ప్రతి నిధులు అందరూ సంతకం చేసి ఇచ్చిన పేపర్ ను వుంచి ఈవిఎం లను సీల్ చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమం నిర్వహణకు సహకారం అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్వో కె. కృష్ణ వేణి, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు, వివిధ పార్టీల ప్రతినిధులు కామన నాగేశ్వర రావు వైస్సార్ సిపి, మరపట్ల శ్యాంబాబు టిడిపి, టి.వంశీ శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడిన చంద్రబాబుపై కుట్రలా

ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ సత్య ప్రభ రాజా

**ప్రత్తిపాడు,అక్టోబర్ 14 (శ్రీ చక్ర)**

రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి పాటుపడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై కుట్రలా చేసి అరెస్టు చేయడం చాలా దురదృష్టకరమని ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా అవేదన తో అన్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గం బాబుతో నేను.. కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టినఅక్రమ కేసులో అరెస్టు అయ్యినెల రోజులకి పైగా జైలు లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబు నాయుడు సంఘీభావం తెలుపుతూ నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో బాబు తో నేనుకార్యక్రమం నాలుగవ రోజు ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామంలో నిర్వహించడం జరిగింది.కార్యక్రమం లో భాగంగా సత్య ప్రభరాజా స్థానిక మహిళల అందరి తో కలిసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి, జగన్ అరాచక పాలనగురించివివరించారు.అనంతరం ప్రత్తిపాడు ఏమ్.డి.పేట కమిటీ హాలు నందు నిర్వహించిన రచ్చబండ కార్యక్రమం లో సత్య ప్రభ రాజామాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుపై జగన్ అక్రమ కేసులు పెట్టి అవినీతి మరక అంటించాలని ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసిన చంద్రబాబు కడిగిన ముత్యం వలె అక్రమ కేసులు నుండి బయట పడతారని అన్నారు.




కార్యక్రమం లో టీడీపీ శ్రేణులు,జన సైనికులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పెద్దలు కొమ్ములు కన్నబాబు, ముదునూరి మురళి కృష్ణంరాజు, జల్లిగంపల ప్రభాకర్ రావు, బొల్లు కొండబాబు,యాళ్ల జగదీష్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులును ప్రతి ఒక్కరూ ఆదుకోవాలి

**ప్రత్తిపాడు: అక్టోబర్ 14 ( శ్రీ చక్ర )**


నిరుపేద విద్యార్థులు ను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలి అని పలువురు కోరారు.పౌష్టికాహార కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్తిపాడులో నిరుపేద విద్యార్థులకు సదా మీ సేవలో వంటి స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు అమూల్యమైనవని అంతర్జాతీయ ఫొటోగ్రాఫర్ అవార్డు గ్రహీత సలాది కృష్ణ అన్నారు. ప్రత్తిపాడు బజారువిధి రామాలయం వద్ద శనివారం సదా మీ సేవలో సంస్థ ఆద్వర్యంలో నిరుపేద విద్యార్థులకు పౌష్టికాహర కిట్లను పంపిణీ చేశారు. సమాజంలో ఎంతోమంది నిరుపేదలు తల్లి ఉంటే తండ్రి లేని వారు తండ్రి ఉంటే తల్లి లేని వారు అనాధలుగా మిగిలిపోయి ఎక్కడ చదవాలో ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితుల్లో విద్యార్థిని విద్యార్థులు బాల్యం అంతా నిరుపయోగంగా మారిపోతుందని ఇలాంటి పరిస్థితుల్లో స్థానికంగా స్వచ్ఛంద సంస్థలు గాని ప్రముఖులు గాని ఒక మంచి సంఘముగా ఏర్పడి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు కోరారు. ఎంతోమంది కోటీశ్వరులు ఉన్నప్పటికీ ఇలాంటి నిరుపేదలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని నిర్లక్ష్యాన్ని వీడి ప్రతి ఒక్కరిని ఆదుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలోసోమేష్,జి.సత్యానందం, బెరి రాంబాబు,సిరసాల మణికంఠ జ్యోతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు వ్యక్తి కాదు మహాశక్తి టిడిపి డాక్టర్స్ లీగల్ సెల్

**తిరుపతి, అక్టోబర్ 14 (శ్రీచక్ర)**

ప్రపంచ రాజకీయ మేధావులలో ఒకరు గా గుర్తింపు పొందిన నారా చంద్రబాబు నాయుడు. సామాన్య వ్యక్తి కాదని, ఓ మహా శక్తి అని టిడిపి డాక్టర్స్ లీగల్ సెల్ సభ్యులు డాక్టర్ ధరణి కొనియాడారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా ముందు ఆ విభాగం సభ్యులు హర్షవర్ధన్, చైతన్య, మురళి, బాలకృష్ణ తదితరులతో కలిసి ధరణి మాట్లాడుతూ. మాజీ ముఖ్యమంత్రి 73 సంవత్సరాలు కలిగిన చంద్రబాబు నాయుడు కు ప్రముఖ వైద్యులచే హెల్త్ చెకప్ లు చేయిస్తూ, హెల్త్ బులేటిన్ ను అవసరాను గుణంగా విడుదల చేస్తూ ఉండాలని డిమాండ్ చేశారు. హెల్త్ చెకప్ లను ఎవరి చేత చేయిస్తారో తెలపరని, రాజమండ్రి జైలు అధికారి చే చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని వెల్లడించడం దారుణమన్నారు. డియాక్ట్ రేషన్ లో చంద్రబాబు ఉన్నాడని ఓఆర్ఎస్ సాగించామని. ఆరోగ్యం బాగానే ఉందని సింపుల్గా తీసుకోవడం ను డాక్టర్ ధరణి తప్పు బట్టారు. బాబు ఆరోగ్యం పై హెల్త్ అసిస్మెంట్ కమిటీని వేసి చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి పై హెల్త్ బుల్లెట్ ను విడుదల చేస్తుండాలన్నారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్, ఎన్టీఆర్ ట్రస్ట్ తదితర ఎన్టీఆర్ సేవా విభాగాలలో పనిచేసే తాము చంద్రబాబు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం పై బాధ్యత తీసుకుంటున్నామన్నారు. రాజమండ్రిలోని బెస్ట్ హాస్పిటల్లో హెల్త్ చెకప్పులు చేయించి ఆరోగ్యం కుదుట పడేవరకు అక్కడే బాబును. ఉంచాలన్నారు. ఇతర రాజకీయ నాయకులు లాగా అనారోగ్యం అంటూ




యాక్షన్ చేస్తూ జైలు నుంచి డిశ్చార్జ్ అయ్యి. తప్పించుకుని ఆసుపత్రుల్లో దర్జాగా హ్యాపీగా గడపడం చంద్రబాబు నాయుడు కి తెలియదని స్పష్టం చేశారు. లేకపోతే 35 రోజులుగా జైల్లో ఉన్నాడంటే ఆయన నిజాయితీ పరుడని స్పష్టమవుతుందన్నారు. త్వరగా విడుదలై ప్రజల్లోకెళతానన్న నమ్మకం చంద్రబాబులో ఉందని చంద్రబాబు క్యారెక్టర్ ను కొనియాడారు.

## శ్రీకాళస్తీశ్వర ఆలయం లో శనివారం అమావాస్య పురస్కరించుకొని భక్తుల తాకిడి అధికం

**శ్రీకాళహస్తి అక్టోబర్ 14 ( శ్రీచక్ర ) :**

శ్రీకాళస్తీశ్వర ఆలయం లో శనివారం అమావాస్య పురస్కరించుకొని భక్తుల తాకిడి అధికం. రెండో శనివారం కావడముతో కరెంట్ తీసేయడం తో ఆలయములో జనరేటర్ పనిచేయకపోవడముతో ఆలయములో పవర్ లేదు, రాహు కేతు పూజ మండపములో కరెంట్ లేక ఆగిపోయిన పూజలు భక్తులు ఆగ్రహం రాహుకాలములో పూజలు చేసుకోవాలని వచ్చిన భక్తులు ఆ సమయానికి పూజలు జరగక పోవడముతో భక్తులు మండపం ఇంచార్జుల పై కి గొడవకు దిగిన భక్తులు చేసేదేమి లేక వెల్లి పోయిన అధికారులు

https://www.sreechakranews.com
తిరుపతి
శ్రీచక్ర
ఆదివారం । అక్టోబర్ । 15 । 2023
Sunday 15 october 2023
email: sreechakratelugu@gmail.com


# మీ నిర్ణయాలకు అండగా ఉంటాం - అభివృద్ధి నిరోధకులను అడ్డుకుంటాం

## టీటీడీ చైర్మన్ శ్రీ భూమన కరుణాకర రెడ్డి కి టీటీడీ ఉద్యోగ సంఘాల మద్దతు

**తిరుపతి, అక్టోబర్ 14 (శ్రీచక్ర)**

తిరుపతి లో సుమారు లక్ష మంది టీటీడీ, అనుబంధ సంస్థల రెగ్యులర్, కాంట్రాక్టు, కార్పొరేషన్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. తిరుపతిలో సుమారు 50 శాతం టీటీడీ ఆస్తులు ఉన్నాయి. టీటీడీ బడ్జెట్ లో 1 శాతం నిధులు తిరుపతి అభివృద్ధికి కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయానికి తాము అండగా ఉంటామని టీటీడీ లోని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించే శక్తులను బహిరంగంగా అడ్డుకుంటామని వారు చెప్పారు. ఉద్యోగులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడం పట్ల శనివారం సాయంత్రం వారు చైర్మన్ ను ఆయన నివాసంలో కలసి కృత్ఙతలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఒకే చోట సుమారు 650 ఎకరాల భూమి సమీకరించి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వడం కరుణాకర రెడ్డి కే సాధ్యం అయ్యిందని వారు చెప్పారు. టీటీడీ బడ్జెట్ లో తిరుపతి అభివృద్ధికి 1 శాతం నిధులు కేటాయించడాన్ని రాజకీయ ప్రయోజనాలకోసం ఒకరిద్దరు రాజకీయ పార్టీల నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేయడం దురదృష్టకరమన్నారు. ఈ అభివృద్ధిని టీటీడీ ఉద్యోగులు, యాత్రీకులు కూడా అనుభవిస్తారని వారు చెప్పారు. పారిశుధ్య కార్మికులకు 5 వేల దాకా, కార్పొరేషన్ ఉద్యోగులకు 3 శాతం జీతం పెంచుతూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారని వారు అభినందించారు. భవిష్యత్తులో కూడా కరుణాకర రెడ్డి తీసుకునే నిర్ణయాలకు అండగా ఉంటామని చెప్పారు. చైర్మన్ శ్రీకరుణాకర రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల తనకున్న ప్రేమ,అభిమానం వల్లే తాను ఈ నిర్ణయాలు తీసుకున్నానని చెప్పారు. ఉద్యోగులందరికీ ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి



లోని టీటీడీ ఆస్తులపైన మున్సిపల్ కార్పొరేషన్ ఒక్క రూపాయ కూడా పన్ను వేయడం లేదనే విషయం కూడా అందరూ గుర్తించాలని కోరారు. అలాగే టీటీడీ సంస్థలు, నివాస ప్రాంతాలకు మున్సిపల్ కార్పొరేషన్ ఉచితంగా నీటి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. తిరుపతి అభివృద్ధి, భక్తుల సదుపాయాల అభివృద్ధి విషయాల్లో టీటీడీ, మున్సిపల్ కార్పొరేషన్ పరస్పర సహకారంతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.

# రాష్ట్రంలో రాచరికం నడుస్తోంది. ఫలితంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది

## అందుకే టిడిపి శ్రేణుల పై దాడులు, అక్రమ అరెస్టులు. అరాచక శక్తులు రాజ్యమేలతే ప్రజలకు కష్టాలే.

## భాను ప్రకాష్ పై జరిగిన దాడిని ఖండించిన టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు.

**తిరుపతి, అక్టోబర్ 14 (శ్రీచక్ర)**

ఆంధ్రప్రదేశ్లో రాచరికం నడుస్తోందని, ఫలితంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు రాష్ట్రంలో రాజ్యాంగ విలువల్ని పూర్తిగా కాలరాసారని వ్యాఖ్యానించారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎత్తిచూపుతున్న ప్రతిపక్ష పార్టీలపై కక్ష కడుతున్నారని విమర్శించారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డరెడ్డే..,కుట్ర రాజకీయాలను ప్రోత్సహించడం వైసిపి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఇకపోతే రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కూడా వినియోగించుకునేందుకు ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకపోవడం జగన్ రెడ్డి నియంతృత్వ పాలనకు పరాకాష్ట అన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులకు తెగబడడం వైకాపా ప్రభుత్వ నిరంకుశత్వానికి అద్దం పడుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఇన్చార్జి భాను ప్రకాష్ ఏం తప్పు చేశారని..,ఆయన పై దాడి చేశారని నరసింహా యాదవ్ ప్రశ్నించారు. ఈ దాడిని టిడిపి తీవ్రంగా పరిగణిస్తోందని, భాను ప్రకాష్ పై దాడికి తెగబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కాలయాపన చేస్తే ప్రత్యక్ష పోరాటాలకు దిగవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. అరాచక శక్తులు రాజ్యమేలుతే ప్రజలకు కష్టాలు తప్పవన్న విషయాన్ని వైకాపా సర్కార్ ఋజువు చేస్తోందని నరసింహా యాదవ్ తెలిపారు. ఇకనైనా జగన్ సర్కార్ తన తీరును మార్చుకోకపోతే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. భాను ప్రకాష్ ను పరామర్శించిన నరసింహా యాదవ్ ఇదిలా ఉండగా శనివారం టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్



తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గం ఇన్చార్జి భాను ప్రకాష్ ను పరామర్శించారు. దాడి జరిగిన విషయాలను ఆరా తీసిన నరసింహా యాదవ్.., ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తున్న వైకాపాకు గుణపాఠం తప్పదని దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేంతవరకు టిడిపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని భాను ప్రకాష్ కు భరోసా కల్పించారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి తామంతా ఐక్యంగా పనిచేద్దామని నరసింహా యాదవ్ భాను ప్రకాష్ కు సూచించారు. అదే సమయంలో వైకాపా వికృత శ్రేష్టలను ఎక్కడికక్కడ తీవ్రంగా పరిగణించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్ రెడ్డి మనోహర ఆచారి తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయిలో ప్రతిభను చాటిన లాస్యశ్రీ కి అభినందనలు తెలిపి, జ్ఞాపిక ను అందించిన వీవర్స్ ఫెడరేషన్ నాయకులు.

**వరదయ్యపాలెం, అక్టోబర్14( శ్రీ చక్ర).**

ఢిల్లీలో ఎన్ సి సి క్యాడట్ గన్ షూటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన జట్టు సభ్యురాలు మన్నె లాస్యశ్రీ ని తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం లోని వారి స్వగృహం నందు వీవర్స్ ఫెడరేషన్ నాయకులు కలిసి సత్కరించి,జ్ఞాపికను,ఆశీస్సులు అందించి,అభినందనలు తెలిపారు. వీవర్స్ ఫెడరేషన్ లో భాగస్వామ్యమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ వీవర్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నాప కుమారస్వామి,మన్నెముద్దు శ్రీనివాసులు,గుత్తి త్యాగరాజు,కన్నా వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని,వరదయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థిని మన్నె లాస్య శ్రీ తల్లిదండ్రులు మన్నె ఋష్యేంద్రబాబు-మన్నె భాగ్యేశ్వరి దంపతులను అభినందించి,బిడ్డను ప్రోత్సహించిన విధానంను ప్రశంసించారు. తమ బిడ్డ వ్యక్తిత్వ వికాసం కోసం మాత్రమే ఎన్సిసిలో చేరడానికి ప్రోత్సహించామని, తర్వాత ఆమె ప్రతిభకు అండగా నిలబడ్డామని తల్లిదండ్రులు వీవర్స్ ఫెడరేషన్ ప్రతినిధులకు తెలిపారు. పుట్టిన ఊరుకు, తల్లిదండ్రులుకు,గురువులకు మంచి పేరుకు తీసుకొని రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇందుకు సహకరించిన ఎన్సిసి అధికారులకు,పాఠశాల అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు. సామాన్య చేనేత కుటుంబం నుండి దేశ రాజధాని ఢిల్లీ స్థాయి వరకు చేరుకుని తన ప్రతిభను కనబరచిన విద్యార్థిని మన్నే లాస్యశ్రీ లాంటి వారు ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శకమని,అలాంటి వారిని గుర్తించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉందని, రాష్ట్ర,జాతీయ,స్థాయిలో ప్రతిభ కనబరిచే వారికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటుందని వీవర్స్ ఫెడరేషన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నె హేమంత్ కుమార్,చిన్నారులు పర్ణిక,డాలిప్రియ తదితరులు పాల్గొన్నారు.



# బొబ్బిలి వీణకు అరుదైన గుర్తింపు

**విజయనగరం, అక్టోబరు 14, ( శ్రీ చక్ర):**

ఆ తీగలు మీటితే వచ్చే సప్త స్వరాలు మనసులను అలరిస్తాయి. ఆ వీణల నుంచి వచ్చే సంగీతం మైమరిపిస్తుంది. సంగీత వాయిద్యాల యవనికలో ఈ వీణలది ప్రత్యేక స్థానం. ఇంతకీ ఏవి అనుకుంటున్నారా.?. అదేనండీ. ఏపీలోని విజయనగరం జిల్లా బొబ్బిలి వీణలు. బొబ్బిలి ప్రాంతంలోని గొల్లపల్లి ఈ వీణల తయారీకి ప్రత్యేక కేంద్రం. బొబ్బిలి వీణలు ఇప్పటికే రాష్ట్రపతి భవన్ నుంచి వైట్ హౌస్ వరకూ ప్రత్యేక గుర్తింపు పొందగా, వీటికి ఇప్పుడు మరో అరుదైన గుర్తింపు లభించింది. 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్' (ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి)కు పథకం అవార్డుకు నామినేట్ కావడంతో మరోసారి తన ఖ్యాతి నిలబెట్టుకోగలిగింది. ఈ సందర్భంగా ఇన్వెస్ట్ ఇండియా టీం వెరిఫికేషన్ కోసం బొబ్బిలిలోని గొల్లపల్లి గ్రామంలో గురువారం పర్యటించారు. టీం సభ్యులు వీణల తయారీ దారులతో మాట్లాడారు. వీటి తయారీ సహా అక్కడి వారి జీవన ప్రమాణాలను తెలుసుకున్నారు. వీణలతో పాటు దీనికి అనుబంధంగా మరిన్ని ఉత్పత్తులను తయారు చేయగలిగే నైపుణ్యాన్ని కళాకారులు పెంపొందించుకోవాలన్నారు. ఇందు కోసం సంపూర్ణ సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. గొల్లపల్లి వీణలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఇక్కడ సంగీత అభిమానులను అలరించే సరస్వతీ వీణల నుంచి చిన్న చిన్న బహుమతుల వీణల తయారీ వరకు ఓ ప్రత్యేకత కలిగి ఉంది. ఇక్కడి వీణలు నేడు ప్రపంచం నలుమూలలకు సరఫరా కావడం సహా, బొబ్బిలి చరిత్రను ఖండాంతరాల్లో ప్రాచుర్యం పొందేలా చేస్తున్నాయి. అంతే కాకుండా తెలుగు వారికి, తెలుగు నేలకు గర్వ కారణంగా నిలిచాయి. మైసూర్, తంజావూరు వీణలు 3 చెక్కలతో తయారు చేస్తే బొబ్బిలి వీణలు మాత్రం ఇక్కడి వడ్రంగులు ఒకే చెక్కతో తయారు చేస్తారు. అందుకే ఇవి ఇంత ప్రత్యేకతను సంతరించుకున్నాయి. పనస చెట్టు కలపను ఏకండీ కర్రతో అద్భుతమైన చేతి పనితో ఈ వీణలను తయారు చేస్తున్నట్లు తయారీదారులు తెలిపారు. దేశ, విదేశాల్లోనూ బొబ్బిలి వీణ రాగాలు మార్మోగుతూనే ఉంటాయి. ఎంతో మంది ప్రముఖుల ప్రశంసలతో అరుదైన గుర్తింపు దక్కింది. ప్రతిష్టాత్మకమైన జీ20 సభ్య దేశాల సమావేశాల్లో సైతం బొబ్బిలి వీణ తన వైభవాన్ని చాటింది. జీఐ గుర్తింపు పొందిన బొబ్బిలి వీణలకున్న పేరు మరే వీణలకు లేదనే చెప్పాలి. సుమారు 300 ఏళ్ల క్రితం బొబ్బిలి సంస్థానాదీశులు మైసూరును సందర్శించారు. ఆ సమయంలో అక్కడి రాజ దర్బారులో వీణా కచేరీ తిలకించారు. ఈ క్రమంలో వీణా మాధుర్యంతో పాటు వాటిని తయారు చేసిన వడ్రంగుల నైపుణ్యం కూడా వారిని ఎంతో ఆకర్షించింది. వీటిని బొబ్బిలిలోనూ తయారు చేయించాలని నిర్ణయించారు. ఇందుకోసం వీణల తయారీలో మెళకువలు నేర్చుకోవాలని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వడ్రంగులను మైసూరు పంపించారు. వారు మైసూరులో మెళకువలు నేర్చుకోగా, వారి వంశీయులు నేటికీ బొబ్బిలిలో వీణలు తయారు చేస్తున్నారు.

# శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ దేవస్థానము అమవాస్య రోజు కావడంతో అన్నదానం



**శ్రీకాళహస్తి అక్టోబర్ 14 ( శ్రీచక్ర) :**

శ్రీకాళహస్తి లో పి వి రోడ్ నందు వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ దేవస్థానమున గత రెండు సవత్సరాలు నుండీ ప్రతి నెల అమవాస్య రోజున మరాఠీ పాలెం వాస్తవ్యులు అయిన బాలాజీ రావు ,యశ్వంత్ రావు వారి ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం జరపబడుతున్నది. ఈ నెల సహాయసహకారాలు అందించిన క్రాంతి కుమార్, డాక్టర్.కృపానిధి ,ఉమేష్ రావు,ఉపేందర్ రెడ్డి, రాజశేఖర్ రావు, రాఘవేంద్ర,గణేష్ బాబు, వినీత్ రెడ్డి,నాగేష్, బాబ్జీ రావు, వినోద్ రావు, అనూష, షర్మిళ, కల్పన, శ్రీరామ్, అరుణ్, అమర్నాథ్,శివకుమార్ రెడ్డివారి, నాగేంద్ర వర ప్రసాద,లీలమోహన , దిలీప్, మయూర్ ప్రసన్న, కార్తికేయన్, చేతలి శర్మ ,జయంత్ సింగ్ , ఆనంద, దీపన్య యాదవ్,జయ గణేష్, హరిహర కుమార్, శివ ప్రసాద్ , వినోద్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్న మరాఠీ పాలెం వస్తవ్యాలు

# శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలో ప్రవేశం

**శ్రీకాళహస్తి అక్టోబర్ 14 ( శ్రీచక్ర) :**

శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలో ప్రవేశం. విద్యార్థినులకు ఈ నెల అక్టోబర్ 16-10-2023 నుంచి 19-10-2023 వరకు కళాశాలలో స్పాట్ అడ్మిషన్ ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలసినదిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాజశేఖర్ గారు తెలియచేసారు. కళాశాల యొక్క కోర్సు మరియు సీట్ల యొక్క ఖాళీల వివరములు :

1. బి. ఏ హౌనర్స్ (హిస్టరీ ) 30
2. బి. కంమ్ హౌనర్స్ (కంప్యూటర్ అప్లికేషన్) 02
3. బి. యస్సీ హౌనర్స్ ( కంప్యూటరు సైన్స్) 22
4. బి. యస్సీ హౌనర్స్ (బాటనీ ) 19

పై కోర్సులలో చేరవలసిన విద్యార్థినులు మరిన్ని వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు : 9441964145 , 9000280032.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 40 మంది ప్రజాపిత బ్రహ్మకుమారి సిస్టర్




**శ్రీకాళహస్తి అక్టోబర్ 14 ( శ్రీచక్ర) :**

శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 40 మంది ప్రజాపిత బ్రహ్మకుమారి సిస్టర్ దర్శనార్థమై విచ్చేశారు,, దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 40 మంది ప్రజాపిత బ్రహ్మకుమారి సిస్టర్ , వీరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారులి.

# కాటన్ స్థావరాల పై దాడులు ఐదుగురిని అదుపులోకి తీసుకున్న సెబ్ అధికారులు

**శ్రీ చక్ర వెంకటగిరి**



తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని తోలిమిట్ట ప్రాంతంలో సింగిల్ నెంబర్ లాటరీ ప్రాంతాలలో దాడులు నిర్వహించారు.. ఈ సందర్భంగా సెబ్ సీఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ.... తోలిమిట్ట ప్రాంతంలో ఐదు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ23 వేల నగదు మరియు నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నామని. అదేక్రమంలో తొలిమిట్ట ప్రాంతానికి చెందిన మనోహర్ ఇంటి వద్ద సింగిల్ నెంబర్ లాటరీ ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని అన్నారు. వారి వద్ద నుండి రూ 13000 నగదు మరియు మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. మొత్తం రెండు ప్రాంతాలలో దాడులు నిర్వహించగా 8 మంది వ్యక్తులను ఏడు సెల్ ఫోన్ లను, 36 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ శేఖర్, పుట్టయ్య, పుల్లయ్య, శ్రీరాములు, మరియు సిబ్బంది

# క్రైమ్..కామెడీతో కీడా కోలా మూవీ

పెళ్లి చూపులు, ఈ నగరానికి ఏమైంది వంటి బంపర్ హిట్ల తర్వాత తరుణ్ భాస్కర్ దర్శకత్వంతో వస్తున్న తాజా చిత్రం 'కీడా కోలా'.. తరుణ్ భాస్కర్, బ్రహ్మానందం, చైతన్య రావు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సరికొత్త క్రైమ్ కామెడీ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ మూవీ దగ్గుబాటి రానా సమర్పణలో నవంబర్ 03న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ విడుదల కాగా ప్రేక్షకుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ సినిమా విడుదల దగ్గర పడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్స్ మొదలు పెట్టింది. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా 'కీడా కోలా' టీమ్ యూనిట్ వరంగల్ (చిజీసజీనిణజీ) వస్తున్నట్లు ప్రకటించింది. హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఆడిటోరియంలో సాయంత్రం 6:30 గంటలకు కీడా కోలా టీం ఈవెంట్ ఉందని వరంగల్ వచ్చేయండి అంటూ మేకర్స్ ట్విట్టర్ లో రాసుకోచ్చారు. వీజీ సైన్మా సంస్థ ప్రొడ్యూస్ చేస్తున్న ఈ సినిమాలో బ్రహ్మానందం, రఘురామ్, రవీంద్ర విజయ్, చైతన్య రావు మదాడి తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తుండగా.. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నాడు.




# నయన్ ఫోటో షూట్


### మ్యాగజైన్ కోసం గ్లామర్ ఆరబోత

దక్షిణాదిలోని కథానాయికల్లో అగ్రహీరోయిన్‌గా రాణిస్తున్న నయనతార తాజాగా ఓ మ్యాగ్‌జైన్ కోసం గ్లామర్ ఫొటో షూట్ నిర్వహించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల నయనతార తమిళంలో నటించిన 'ఇరైవన్', బాలీవుడ్‌లో 'జవాన్' చిత్రాలు మంచి విజయం సాధించిన విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా 'జవాన్' కలెక్షన్లు బాలీవుడ్‌లో పాత రికార్డులను తిరగరాశాయి. ప్రస్తుతం ఆమె 'టెస్ట్' అనే మూవీతో తన 75వ చిత్రంలో నటిస్తున్నారు. ఇదిలావుండగా నయనతార తన సినీ కెరీర్ ఆరంభంలో 'బిల్లా' వంటి చిత్రాల్లో ఫుల్ ఎక్స్‌పోజింగ్ చేస్తూ నటించారు. ఆ తర్వాత ఆమె ఎక్స్‌పోజింగ్‌కు దూరంగా ఉంటున్నారు. లేడీ ఓరియంటెడ్ చిత్రాలకు ప్రాధాన్యం ఇస్తూ.. తన ఇమేజ్‌ను పెంచుకుంటూ వచ్చారు. ఎవరైనా హీరో సరసన నటించినప్పటికీ.. హుందా అయిన పాత్రలనే ఆమె చేస్తోంది. కానీ ఇప్పుడు ఆమె మనసు మార్చుకుందనేలా కోలీవుడ్ ప్రేక్షకులు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆమెకు బాలీవుడ్‌లో స్థిరపడాలనే ఆశ ఉందనే విధంగా కోలీవుడ్ మీడియా సైతం వార్తలు రాస్తుండటం విశేషం. 'జవాన్' బ్లాక్‌బస్టర్ హిట్‌తో బాలీవుడ్‌లో స్థిరపడేందుకు నయనతార ప్రయత్నాలు మొదలెట్టిందని.. అందుకే మళ్లీ ఎక్స్‌పోజింగ్ వైపు మొగ్గు చూపుతుందనే కామెంట్స్ నయనతారపై వినిపిస్తున్నాయి. ఆమెపై ఇలాంటి వార్తలు రావడానికి కారణం.. తాజాగా బాలీవుడ్‌కి చెందిన ఓ మ్యాగ్‌జైన్ కవర్ పేజీ కోసం నిర్వహించిన ఫొటోషూటే. ఈ ఫొటోషూట్‌లో ఆమె గ్లామర్‌ని ఒలకబోసింది. బాలీవుడ్ ప్రేక్షకులను ఆకర్షించాలనే ఇలా నయనతార ఎక్స్‌పోజింగ్‌కు దిగిందనేలా.. ఈ ఫొటోలను షేర్ చేస్తూ నెటిజన్లు కూడా కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం నయనతారకు చెందిన ఈ ఫొటోలు టాక్ ఆఫ్ ద సోషల్ మీడియాగా మారాయి. మరి నిజంగా ఆమె బాలీవుడ్‌లో స్థిరపడేందుకే ఇలా చేసి ఉంటుందా? అనే విషయం మాత్రం తెలియాల్సి ఉంది.



# టైగర్ ట్రైలర్‌కు భారీ స్పందన


టాలీవుడ్ మాస్ మహారాజ రవితేజ తాజాగా నటిస్తున్న పాన్ ఇండియా సినిమా టైగర్ నాగేశ్వర రావు. 1970లో స్టూవర్ట్‌పురంలో పాపులర్ దొంగగా చలామణిలో ఉన్న టైగర్ నాగేశ్వర్ రావు జీవిత కథ ఆధారంగా ఈ మూవీ తెరకెక్కుతోంది. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ అక్టోబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుండగా.. రీసెంట్‌గా విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీ నుంచి బధిరుల కోసం సైన్ లాంగ్వేజ్ టైగర్ నాగేశ్వర రావు స్పెషల్ ట్రైలర్‌ను మేకర్స్ లాంఛ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా బధిరుల కోసం ఈ మూవీని ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో 65 స్క్రీన్స్‌లో విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఇలాంటి ఫీట్ చేసిన తొలి తెలుగు సినిమాగా అత్యంత అరుదైన రికార్డును టైగర్ నాగేశ్వర రావు ఖాతాలో వేసుకుంది. ఇక టైగర్ నాగేశ్వర రావు ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో కూడా అక్టోబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్లు మేకర్స్ తెలిపారు.




# భగవంత్ కేసరికి సెన్సార్ పూర్తి

### బాలయ్య ఫ్యాన్స్‌కు ఇక పూనకమేనంటూ హల్‌చల్

మరో ఐదు రోజుల్లో ఈ పాటికి నేలకొండ భగవంత్ కేసరి అరాచకం గురించి మాట్లాడుకుంటాం. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్‌లు సినిమాపై ఓ రేంజ్‌లో అంచనాలు నెలకొల్పాయి. ముందు నుంచి అనీల్ రావిపూడి దర్శకుడు కాబట్టి విజిల్స్ వేయించే డైలాగ్స్, గూస్‌బంప్స్ తెప్పించే సీన్లు గట్రా ఉండవేమో అని అందరిలో చిన్న డౌట్ ఉండేది. కానీ టీజర్, ట్రైలర్‌లు రిలీజయ్యాక.. అసలు సిసలైన బాలయ్య మాస్‌ను ఈ సినిమాలో చూడబోతున్నాం అని ఓ క్లారిటీ వచ్చేసింది. బీ, సీ సెంటర్‌ల ఆడియెన్స్ ఏవేవి కోరుకుంటో అవి ఈ సినిమాలో పుష్కలంగా ఉండబోతున్నట్లు స్పష్టం అయింది. మరీ ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ను సైతం రప్పించే కంటెంట్ ఈ సినిమాలో ఉందని అనీల్ హింట్ ఇచ్చేశాడు. తాజాగా ఈ సినిమా సెన్సార్‌ను పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చారు. అంతేకాకుండా సినిమా చూసిన తర్వాత సెన్సార్ వాళ్లు సినిమా బాగుందని టీమ్‌ను అప్రిషియేట్ చేసిందట. ఈ సినిమాలో ఇంటర్వెల్ సీన్ అరాచకమట. మరీ ముఖ్యంగా బాలయ్య స్క్రీన్ ప్రజెన్స్‌కు థమన్ పూనకాలు తెచ్చే రేంజ్‌లో మ్యూజిక్ ఇచ్చాడట ఇంటర్వెల్ సీన్‌కు సీట్‌లలో ఒక్కరు కూడా కూర్చోరని.. థియేటర్‌లు దద్దరిల్లిపోతాయని సెన్సార్ టాక్. ఇక ఈ సినిమాలో బాలయ్య విశ్వరూపం చూస్తామట. ఇక ఈ సెన్సార్ రిపోర్ట్‌తో సినిమాపై అంచనాలు ఓ రేంజ్‌లో పెరిగాయి. ఇక ఈ సినిమా బిజినెస్ ఓ రేంజ్‌లో జరుగుతుందని ఇన్‌సైడ్ టాక్. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు సుమారుగా రూ.60 కోట్ల రేంజ్‌లో బిజినెస్




జరుగుతుందని తెలుస్తుంది. ఇక రెస్ట్ ఆఫ్ ఇండియా, ఓవర్సీస్ కలుపుకుంటే మరో రూ. 20 కోట్లు ఈజీగా బిజినెస్ జరుగుతుందట. మొత్తంగా చూసుకుంటే బాలయ్య కెరీర్‌లోనే అత్యధికంగా రూ.80 కోట్ల రేంజ్‌లో బిజినెస్ జరుపుకుంటుందట. ఇది బాలయ్య కెరీర్‌లో ఆల్‌టైమ్ రికార్డు. పోటీగా లియో, టైగర్ నాగేశ్వరరావు వంటి సినిమాలున్నా ఈ రేంజ్‌లో బాలయ్య సినిమాకు బిజినెస్ జరుగుతుందంటే మాములు విషయం కాదు. అనీల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో బాలయ్యకు జోడీగా కాజల్ అగర్వాల్ నటిస్తుంది. శ్రీలీల కీలక పాత్ర చేస్తుంది. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ÷న్ స్క్రీన్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నాడు.

# రజనీ కోసం లోకేశ కొత్త ప్రయోగం

'ఖైదీ', 'మాస్టర్', 'విక్రమ్' చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్ . కోలీవుడ్‌తోపాటు టాలీవుడ్‌లోనూ క్రేజ్ సంపాదించుకున్న ఈ డైరెక్టర్ ప్రస్తుతం విజయ్ హీరోగా 'లియో' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. లియో తర్వాత సూపర్ స్టార్ రజనీకాంత్ తో ఓ సినిమా చేయబోతున్నారు లోకేష్. ఈ సినిమా గురించి కొన్ని ఆసక్తికరమమైన విషయాలు చెప్పారు లోకేష్. లోకేష్ కనకరాజ్ తన ప్రతి సినిమా కథకి ముడి పెడుతూ 'లోకేష్ సినిమాటిక్ యూనివర్స్' క్రియేట్ చేసిన సంగతి తెలిసింది. రజనీకాంత్‌తో చేయబోయే చిత్రం మాత్రం ఇందులో భాగంగా వుండదు. ఈ సినిమా కోసం చాలా కొత్త ప్రయోగం చేస్తున్నారట లోకేష్. ఆ ప్రయోగం తనకి కూడా కొత్తదేనని, ఇలాంటి ఫార్మెట్ లో ఇండియన్ సినిమాలో ఇప్పటివరకూ ఏదీ రాలేదని, తన గత సినిమాలకి, రజనీకాంత్ సినిమాలకి .. ఇది పూర్తిగా కొత్తగా వుండే సినిమాని, ఈ ప్రయోగం ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో, ప్రేక్షకులు ఎలా తీసుకుంటారో అనే ఆసక్తి తనలో వుందని చెప్పుకొచ్చారు లోకేష్. లియో విడుదలైన వారం రోజుల తర్వాత రజనీ సినిమా ప్రీప్రొడక్షన్ మొదలౌతుంది.



# కెసిఆర్ పేరుతో సినిమా

కేసీఆర్' పేరుతో ఇప్పుడొక సినిమా రాబోతోంది. గ్రీన్ టీ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో విభూది క్రియేషన్స్ పతాకంపై 'జబర్దస్త్' షో తో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రాకింగ్ రాకేష్ ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. 'గరుడవేగ' వంటి ఎన్నో చిత్రాలకు డీవోపీగా పని చేసిన అంజి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర టైటిల్ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. తెలంగాణ ప్రాంతం బంజారా తాండ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రానికి 'కేసీఆర్' అంటే..కేశవ్ చంద్ర రమావత్ అనే పవర్ ఫుల్ టైటిల్ లాక్ చేశారు. తెలంగాణ మంత్రి మల్లారెడ్డి చేతులు మీదగా మల్లారెడ్డి యూనివర్సిటీలో 50 అడుగుల కటౌట్‌తో 50,000 మంది స్టూడెంట్స్ సమక్షంలో టైటిల్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణతో పాటు చిత్ర బృందం హాజరయ్యారు.



Printed and Published and Owned by **K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **Phone No. 9491789892, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**